


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 05 అక్టోబర్ 2025
పేజీలు 13




అవినీతి అక్రమాల్లో రూ.కోట్లు గడించినా చర్యలు శూన్యం

విచారణ అధికారిణి భయపడ్డారా? లేదా భయపెట్టారా?

## ఆ అవినీతి, శాడిస్ట్ ఉద్యోగిపై
# విచారణ ఏదీ?

శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ ఉద్యోగి పేరు చెబితేనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హడల్... ఆయన అవినీతి అక్రమాల్లో మర్రి చెట్టుకు మించినవాడే... ఆ శాఖను అటు పెట్టుకుని 100 కాదు 200 కాదు రూ.వేల కోట్లు నింపాదిగా దోచేశాడు... ఉద్యోగం చిన్నదైనా లగ్జరీకారులోనే ఆయన నిత్యం ప్రయాణం చేస్తుంటాడు... తన ఆర్థిక అంగ అధికార బలంతో శాఖనే గడగడలాడించే స్థాయికి ఎదిగాడు. డబ్బు మదం అనేది ఆయన శరీరంలో నరనరానా పాకింది. జిల్లాను పరిపాలించే ఉన్నతాధికారి నీ సైతం అంతర్గత సమావేశంలో విమర్శించే స్థాయికి ఎదిగారు. ఆ శాఖ పేరు చెప్పగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తగా టక్కున గుర్తుకొచ్చేది ఆయన పేరే. సభ్యత సంస్కారం మచ్చుకైనా కనిపించదు. ఆ ఉద్యోగి అవినీతి అక్రమాలు వికృత చేష్టలు వేధింపులపై నేటి దినపత్రిక సూర్యలో వరుస కథనాలు ప్రచురించడం తో జిల్లా యంత్రాంగం విచారణకు ఆదేశించింది.

02

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి
మేజర్ న్యూస్

- కొందరు మహిళా ఉద్యోగులపై అసభ్య ప్రవర్తన
- శిశు సంక్షేమ శాఖను గుప్పెట్లో పెట్టుకొని శాసిస్తున్న వైనం
- విచారణకు ఆదేశించి పక్షం రోజులు దాటినా...
- పట్టించుకోని విచారణ అధికారి

విచారణకు ఆదేశించి 16 రోజులు దాటుతున్నా చర్యలకు ఉపక్రమించకపోవడం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురునీ విస్మయానికి గురి చేస్తోంది. అయితే ఆ ఉద్యోగి ఆర్థికంగా అధికార బలానికి భయపడి విచారణకు వెనుకంజ వేస్తున్నారా? లేదా మరే కారణమేదైనా ఉందా అన్న సంశయాన్ని పలువురు వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడుతుంది.

**అవినీతి ఉద్యోగిపై విచారణ ఏది?**

సత్యసాయి జిల్లా కేంద్రంలోని శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలతో పాటు మహిళల పట్ల అసభ్య ప్రవర్తన పై పత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా నూతన కలెక్టర్ సీరియస్ గా పరిగణించి



## ఆటో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ఆటో డ్రైవర్ వేషధారణలో ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఎమ్మెల్యే ఆటో నడిపి, ఆటో డ్రైవర్లతో మమేకమైన ఎమ్మెల్యే**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్ వేషధారణలో ఆటో నడిపి ఆటో డ్రైవర్లతో మమేకమై ఆటోవాలాగా పాత్ర పోషించి, ఆటో డ్రైవర్లను ప్రజలను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నెరవేరుస్తూ, అన్ని వర్గాల సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం అజెండాగా పెట్టుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం రూ.15000లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్ వేషధారణలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని బాబు జార్జివన్ రామ్ విగ్రహానికి ఆటో డ్రైవర్ తో కలిసి పూలమాలు వేసి, అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు మీఅహర్నిశలు సమిస్తుందని, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే

మిగతా 3లో




అనంతలో ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి అవినీతి మాయాజాలం!!! నెల నెల రెండు జిల్లాలలో ఉన్న 21, మంది సిఐలు ఒక్కొక్కరు 5 లక్షల చొప్పున నెల మామూలు వేయాల్సిందే! జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చు!! అని మన జిల్లాల అధికారి హామీ!!

## సీఎంగారు.. ఎక్సైజ్ మంత్రిగారు
# జర అనంతపురము వైపు చూడండి!

- ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి అక్రమాలతో
- కిందిస్థాయి ఉద్యోగుల హైరానా!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో మాత్రం, ఎక్కువ ధరకు, అమ్ముకోకూడదంటూ నిబంధన, విధించిన ఉమ్మడి జిల్లాల అధికారి!! డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర స్థాయిలో ఒత్తిళ్ళ, నిన్నటి నెలలో సీఎం ప్రోగ్రాం లో ఖర్చు అంతా కింద స్థాయి సీఐల,తోనే భరించేలా ఆదేశాలు.

మిగతా 3లో




# ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు...

## ఉపాధి హామీ ఏపీ ఒ పోలేరయ్య.




కూడేరు మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఉపాధి పనులు చేపట్టడం కొరకు పనుల గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియపై శనివారం కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం, చోళ సముద్రం జెల్లిపల్లిగ్రామపం చాయతీలలో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఏపీఓ పోలేరయ్య ఈసీ రాజేష్ కుమార్ సంబంధితగ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది ప్రజలు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల వార్షికోత్సవం నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు

## ప్రతి అడవి జంతువుని రక్షిద్దాం : సెక్షన్ ఆఫీసర్ షాన్వాజ్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జిల్లా అడవి శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఒంటిమిద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణ, వాటి ఉపయోగాలపై విద్యార్థులకు, గ్రామ ప్రజల కు కళ్యాణదుర్గం అడవిశాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ షాన్వాస్, బీట్ ఆఫీసర్ నాగే నాయక్ మాట్లాడుతూ ప్రకృతిలో వన్యప్రాణులతో ఎంతో ముఖ్యమైన స్థానం ఉంది. ఈ పర్యావరణ సమతుల్యత కాపాడటంలో మనిషికి జీవితానికి అవసరమైన లేక వనరులను అందించడంలో కీలక పాత్ర వహిస్తాయి. మొదటగా వన్యప్రాణులు ఆహారపు గొలుసులో సమతుల్యతను ఉంచుతాయి. పులులు చిరుతల వంటి మాంసాహార జంతువులు శాఖాహారుల జంతువులను నియంత్రిస్తాయి. ఈ విధంగా ప్రకృతిలో సమతుల్యం ఏర్పడుతుంది. పక్షులు, జంతువులు విత్తనాల వ్యాప్తి చేసి కొత్త మొక్కలు పెరగడానికి సహాయపడతాయి. అలాగే తేనెటీగలు, సీతాకోకచిలుకలు పరాగ సంపర్కం చేయడం వల్ల పంటలు, పూలు పండిస్తారు. ఆహారపరంగా, ఔషధపరంగాను వన్యప్రాణాలు మనిషికి ఎంతగానో ఉపయోగపడతాయి. అడవి లో భయభ్రాంతులకు గురి చేస్తూ ఒక పులి 500మంది పోలీసులు చేసే పని చేస్తుంది. ముఖ్యంగా నెమళ్లు పాములను, చిన్నచిన్న కీటగాలనుంటిని పంటలకు రక్షణ ఇస్తుంది. మొత్తానికి వన్ ఎప్రాణాలు లేకుండా ప్రకృతి అసంపూర్ణం ఇవి మన పర్యావరణాన్ని రక్షించి మన జీవితానికి సహజమైన ఆధారమవుతాయి. కాబట్టి వన్యప్రాణాలను సంరక్షించడం మనందరి కర్తవ్యం. ఈ కార్యక్రమంలో వాల్య నాయక్, నరేంద్ర, రాము తదితరులు అడవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సంక్షేమం: గుమ్మనూరు ఈశ్వర్



గుత్తి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమని గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తక్కువ కాలంలో సంక్షేమ పథకాలతో నెలకు ఒక పండుగ చేసుకుంటున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసి టిడిపి విజయకేతనం ఎగరవేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా, యంపిడిఓ ప్రభాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, బర్థివలి, సర్పంచ్ లింగమయ్య, రాజా, రామకృష్ణ, తిమ్మప్ప, మద్దిలేటి సోమశేఖర్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.

## వారి వద్ద నుండి భారీ స్థాయిలో వెండి విగ్రహాలు గొడుగులు గంటలు స్వాధీనం : జిల్లా ఎస్పీ జగదీష్.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : దేవాలయాలను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడిన ముగ్గురు, అంతర్రాష్ట్ర దొంగల,ముఠాను అరెస్టు చేసి రూ.22 లక్షల విలువ చేసే 12.350, కేజీల ల వెండి, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 కేజీల ల ఇత్తడి గంటలు, 5 కేజీల ల రాగి బిందె స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ఈ ముఠాను పట్టుకుని మొత్తం 20 కేసులను కళ్యాణదుర్గం రూరల్ యు.పి.ఎస్ పోలీసులు, చేదించినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ముగ్గురు నిందితులు పాత నేరస్తులు అని అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం జిల్లా, హిరియూరు, అబ్బినహోల్, చెల్లికేర టౌన్ లలో జరిగిన దొంగతనాల కేసులలో వీరు నిందితులు అని వ్యసనాలు, జల్సాలకు అలవాటుపడి వాటిని తీర్చుకునేందుకు దొంగలుగా మారిన వైనం పూర్తిస్థాయిలో తెలియజేశారు



జిల్లా ఎస్పీ జగదీష్ ,ఈ ముగ్గురూ ఒక ముఠాగా ఏర్పడి ఊళ్ళ యందు జన సంచారం లేని ప్రదేశాలలో ఉన్న ఇళ్లను, ఊరి చివరన ఉన్న దేవాలయాలను టార్గెట్ చేసుకున్నారు. అని దేవాలయాలు, ఇళ్లకు వేసిన తాళాలు పగులకొట్టి విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను, ఇత్తడి, రాగి వస్తువులను దొంగతనాలు చేశారు అని, 18 దేవాలయాల్లోనూ రెండు ఇళ్లల్లోనూ దొంగతనాలు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరణ ఇచ్చారు వీరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలియజేశారు.

# ఆ అవినీతి, శాడిస్ట్ ఉద్యోగిపై విచారణ ఏదీ?

▸▸ మొదటి పేజీ తరువాయి

గత నెల 19వ తేదీన విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా కర్నూలు ఆర్ జె డి అధికారి రోహిణి ని నియమించారు. అయితే విచారణకు ఆదేశించి 16 రోజులు దాటుతున్న క్షేత్రస్థాయిలో పర్యటించి ఆ ఉద్యోగి అవినీతి అక్రమా లపై సమగ్ర విచారణ చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వ్యవస్థలని మేనేజ్ చేయడంలో ఆ ఉద్యోగి దిట్ట. అర్జేటి మేడం అవినీతి ఆరోపణలకు దూరంగా ఉంటూ ముక్కు సూటిగా వ్యవహరించి తత్వం ఆమె సొంతం అనే భావన ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే అవినీతి ఉద్యోగి పై విచారణకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అక్రమాస్తుల కూడబెట్టడంపై రెండుసార్లు ఏసీబీ చేతికి దొరికి సస్పెండ్ అయి ఉద్యోగి గత ప్రభుత్వంలో తిరిగి తన పలుకుబడినీ ఉపయోగించి ఉద్యోగం పొందాడు.

**సస్పెన్షన్‌కు దూరంగా పావులు కదుపుతూ:** ఈసారి ఎలాగైనా సస్పెన్షన్‌కు ఛాన్స్ ఇవ్వకుండా బయటపడాలని ఆ ఉద్యోగి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. తనకున్న పలుకుబడితోపాటు డబ్బులు వెదజల్లైనా సరే సస్పెండ్ గురి కాకుండా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధికార పార్టీలోని ముఖ్యమైన నాయకులను సంప్రదించినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధురాలు సైతం ఆ ఉద్యోగి వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. తన నియోజకవర్గంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడం పట్ల రాష్ట్రస్థాయి అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో సత్య సాయి జిల్లాలో ఎవరు నుంచి సరైన సహకారం లేకపోవడంతో అనంతపురం జిల్లాలోని ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి శరణు కోరినట్లు తెలుస్తోంది. ఆ ప్రజాప్రతినిధి కూడా చేతులెత్తేయడంతో మరో మార్గం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# హౌసింగ్ బోర్డ్‌లోని ఎస్సార్ మద్యం షాపు వద్ద రోడ్డుపై హల్చల్

## అమ్మాయిని, వేధించిన యువకుడిని అరెస్టు చేసి 14 రోజులు రిమాండ్‌కు తరలించిన రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డులో నిన్నటి దినం ఎస్సార్ మద్యం దుకాణం వద్ద మద్యం సేవించి రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఆపి అమ్మాయిని వేధించిన కేసులో ఒక యువకుడిని అరెస్టు చేసి 14 రోజులు రిమాండ్ కి తరలించిన రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ యాదవ్, అతడితోపాటు ఇంకా ఇద్దరు స్నేహితులపై కూడా కేసులు నమోదు చేసినట్లు శ్రీకాంత్ యాదవ్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎవరైనా ఆకతాయిలు, అమ్మాయిలని వేధిస్తే కఠిన చర్యలు, తప్పవని ఆదేశాలు జారీ చేశారు

# కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టర్ కార్యాలయం లో నూతన కలెక్టర్ ఆనంద్ ని నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిసి ఫ్లవర్ బొకే అందించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కు నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ఛాంపియన్ మునీంద్ర, సోమనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగల వంక గ్రామానికి చెందిన రైతు కురుబ పోతన్న (71) అప్పుల బాధతో విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యలకలవంక గ్రామంలో మృతుడు పోతన్న తనకున్న ఏడెకరాలు వ్యవసాయ పొలంలో బోర్లు వేయించడానికి మరియు పంటల పెట్టుబడి కోసం సుమారు 25 లక్షల రూపాయలు అప్పులు చేసి సరైన పంటలు రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకోగా ఇది గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతుని భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివా తెలిపారు.

# డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ వెంకటరమణను సన్మానించిన అపుస్మ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కు విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ వెంకటరమణ ను శనివారం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో అపుస్మ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, గాజుల చంద్ర, మధుసూదన్ రెడ్డి, అన్వర్, సుగుణాకర్, రామచంద్రారెడ్డి, రఘునాథ్ రావు, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి మండలంలోని బీసీసీ రోడ్డు ప్రక్కనగల పెద్దమ్మ దేవాలయం వెనుక భాగంలో ఉన్న రైల్వే పట్టాలపై శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడు. ప్రజల సమాచారం మేరకు మృతుని ఆచూకీ తెలియకపోవడంతో గుంతకల్ రైల్వే డివిజన్ కు సంబంధించిన పోలీసులు మృతదేహాన్ని స్వాధీన పరచుకొని గుంతకల్లుకు తీసుకువెళ్లినట్లు తెలిసింది.

# దుర్గామాత కలశం నిమజ్జన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ దేవాలయంలో దసరా పండగ సందర్భంగా గౌరీ మాతకు దుర్గాదేవి అలంకరణలతో గత 11 రోజులుగా పూజలు నిర్వహించి శనివారం రోజు మహిళా భక్తులు, గ్రామ ప్రజలు దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి అమ్మవారిని (దుర్గామాత) పురవీధుల గుండా భజనలతో ఊరేగింపుగా వెళ్లి మాంగోటి చెరువులో కలశ నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# పార్టీలకు అతీతంగా ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు ఆర్థిక సహాయం

**- ఖాతాల్లో జమయైన సొమ్మును కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించుకోండి**

**-ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది**

**- రాప్తాడు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కు పార్టీలకు అతీతంగా రూ.15వేలు ఆర్థిక సహాయంను అందిస్తుందని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని శనివారం అనంతపురం రూరల్ మండలంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రారంభించారు. తొలుత పాపంపేట పంచాయతీలోని కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్నా ఐరన్ మార్ట్ వద్ద నుంచి ఆటో ర్యాలీ ప్రదర్శనను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ బిజెపి, జనసేన నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ఆటోలో ఎక్కి కొద్ది దూరం ఆటో నడిపి డ్రైవర్లు కలసి ప్రయాణం చేశారు. వందలాది ఆటోలు ప్రదర్శనగా పాపంపేట పంచాయతీ నుండి అక్కంపల్లి పంచాయతీలోని జెఎస్పి ఫంక్షన్ హాల్ వరకు చేరుకున్నారు. అనంతరం హాలులో రూరల్ ఎంపీడీవో పి దివాకర్ అధ్యక్షతన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి చైతన్య కిషోర్, జనసేన రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ పవన్ కుమార్ , రాప్తాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్, ఎంవిఐ సునీల్ కుమార్ హాజరయ్యారు.అనంతరం రాప్తాడు నియోజకవర్గానికి 1752 మందికి రూ. 2. 63 కోట్ల మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకాన్ని అందిస్తున్నారని రూ. 463 కోట్ల ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందని దీనిపై ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్దిదారులతో పదివేల రూపాయలు తీసుకుంటున్నామన్న వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. మరోసారి తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎం. వేణుగోపాల్, టిడిపి మండల కన్వీనర్లు జింక సూర్యనారాయణ, గంతి శ్రీనివాసులు, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, టిడిపి మండల నాయకులు పాములాయి రఘు తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి, జనసేన నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోస వ్యాధులు చికిత్స శిబిరాన్ని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి అట్టాసంగా మండలంలోని గొడసలపల్లిలో శనివారం ప్రారంభించారు.. అనంతరం పశువైద్యాధికారులు నాయకులు మాట్లాడుతూ పొయ్యి దూడల ఉత్పత్తి ప్రకారం లింగ నిర్ధారణ వీర్యం ద్వారా 90%శాతం పొయ్యదూడలా పుట్టించడం వంటివి సక్రమిస్తాయని పశు వైద్యాధికారులు అమ్రేష్ తెలిపారు .. ఈ పథకం ద్వారా పశువులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన 1009. 495 మెట్రిక్ టన్నుల యూరియా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కోరమండల్ కంపెనీకి చెందిన 1009.495 మెట్రిక్ టన్నుల యూరియా శనివారం జిల్లాకు చేరుకున్నట్లు అనంతపురం డివిజన్ ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరిన యూరియాను ఏ డి ఏ పరిశీలించారు. జిల్లాకు చేరిన యూరియాను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 520 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు, గ్రోమోర్ సెంటర్ ల కు489.495 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# సీఎంగారు.. ఎక్సైజ్ మంత్రిగారు జర.. అనంతపురం వైపు చూడండి!!!

▸▸ మొదటి పేజీ తరువాయి

తాము నెల నెల మామూలు ఇస్తూ కూడా, ఉమ్మడి జిల్లాల అధికారి, తమ ను ఇబ్బంది పెడుతుండడంపై ఆందోళనలో సిఐలు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. రెండు జిల్లాల్లోనూ ప్రతి షాపుకు డబ్బులు వేయాల్సిందే నని, డబ్బులు ఇవ్వకపోతే, వారిపై అనవసరంగా విజిట్ చేయాలంటూ వెళ్లి, స్టేషన్లో ఉన్న అవకతవకల పై తీవ్ర స్థాయిలో మండిపాడు పడతారని సమాచారం. నిన్నటి నెలలో వచ్చిన ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, వచ్చినప్పుడు రవాణా ఖర్చులు వచ్చిపోయే అన్ని సుమారు రూ.4 లక్షలు అనంతపురం టౌన్ సిఐ పై వేశారని, ఉమ్మడి జిల్లాల అధికారి తమపై తీవ్రస్థాయిలో డబ్బుల కోసం డిమాండ్ చేస్తున్నారని మిగతా వారితో ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రతి సీఐ నెల నెల లక్షల రూపాయలతో, పాటు అన్ని ఖర్చులు భరించించాల్సిన, అవసరం ఉందని, ఉమ్మడి జిల్లాల అధికారి ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. సీఎం గారు జర చూడండి ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి అక్రమాలను. ఉమ్మడి జిల్లాల్లో, 250 పైచిలుకు వైన్ షాపులు!! ప్రతి వైన్ షాప్ కి 35000 ఎక్సైజ్ పోలీసులకు ఇవ్వాల్సిందే!! ఉమ్మడి జిల్లాల్లో సుమారు 50 బార్లు, ప్రతి బార్లను నెల ,నెలా,35000 ఇయ్యాల్సిందే!! ఉమ్మడి జిల్లాల అధికారి అవినీతి అక్రమాలు ఇంకా లోతుగా, విశ్లేషత్మకంగా మరో సంచికలో!!

# ఆటోమిత్రలకు అండగా చంద్రన్న

**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో ఆటో వాలా సంబరాలు**



**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ -సూపర్ హిట్ అయిన తర్వాత చంద్రబాబు ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు, తో బెంబేలు చెందుతున్న ఆటో డ్రైవర్లు కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన ఆటోమిత్ర పథకం క్రింద ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు 15000వేల రూపాయలపథకం శనివారం లాంచానంగా ప్రారంభించిన, ఆటో డ్రైవర్లు ఖాతాలోకి అమౌంట్ జమ చేయడం తో అనంతపురం రూరల్ పరిధిలో ఐరన్ మార్ట్ నుండి రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ ఆధ్వర్యంలో ఆయా మండల కన్వీనర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆటో డ్రైవర్లు ఆటో ల్లో ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలకన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు, ఆటోడ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

▸▸ మొదటి పేజీ తరువాయి



మా ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఆర్థికంగా చేయూతను అందించేందుకు ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించేం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వంలో రహదారులన్నీ గుంతలతో దర్శనమిచ్చాయని, పట్టణం అభివృద్ధి చేసి ఆటో వాహనదారులకు ఇబ్బంది లేకుండా నూతన రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆటో డ్రైవర్ల వేషధారణలో ఆటో డ్రైవర్లతోపాటు, ప్రజలును ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి నాయకులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడుని నియమించినందుకు కళ్యాణదుర్గం కంబదూరు మండలం, ఒంటారెడ్డిపల్లి జెల్లిపల్లి గ్రామాలకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి ఆయన క్యాంపు కార్యాలయంలో దుశ్యాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆటో డ్రైవర్ల సేవలో పథకం పామిడిలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆటో డ్రైవర్లతో కలిసి అంబేద్కర్ సర్కిల్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలవాలని ఉద్దేశంతో దాదాపుగా రెండు లక్షల 90,234 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15000ల చొప్పున వారి అకౌంట్ లోకి జమ చేయడం జరిగిందని, ఈ లెక్కన ఏడాదికి దాదాపుగా 435 కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చు చేసినట్లు గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తారని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, ఆటో డ్రైవర్ల యూనియన్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు బ్రహ్మసముద్రం మండల ఆటో డ్రైవర్లు లక్ష్మన్న, ప్రభాకర్, చిత్తయ్యా, జయన్న, దూదేకుల సిద్దయ్య నాగరాజు దాదు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్ష్మన్న, ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు ఇస్తామని, ప్రజాగళంలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతి ఆటో డ్రైవర్ కు ప్రభుత్వం అందించే 15000రూపాయలు అందించే విధంగా కృషి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు బ్రహ్మసముద్రం ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో జరిగే "ప్యాఫ్టో పోరుబాట" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా ప్యాఫ్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై విజయవాడ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7న జరిగే చలో విజయవాడ – ప్యాప్టో పోరుబాట కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. బెలుగుప్ప గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు శనివారం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్ మరియు బెలుగుప్ప ఫ్యాప్టో నాయకులు చెక్కె తిప్పేస్వామి, నరేష్, అర్జున్ ఆధ్వర్యంలో ఫ్యాప్టో పోరుబాట పోస్టర్లు, పాంప్లెట్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ విజయవాడలో జరిగే ప్యాఫ్టో పోరుబాట కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, మండల ఫ్యాప్టో నాయకులు చెక్కె తిప్పేస్వామి, నరేష్, శ్రీనివాసమూర్తి, అర్జున్, వెంకట సురేష్, సూర్యనారాయణ, బి తిప్పేస్వామి, వేణుగోపాల్, ప్రభాకర్, హుస్సేన్ పీరా, మోహన్, రాము, నాగేంద్ర, లక్ష్మీపతి, సూర్యనారాయణ నాయక్, జనార్ధన్, హరికృష్ణ తదితర ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మహబూబ్ సుబహాని (దస్తగిరి స్వామి) గ్యార్మి ఉరుసు ఉత్సవం

**ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**

**కుల మతాలకు అతీతంగా హాజరైన భక్తులు**

**అత్యంత ఘనంగా జరిగిన దువా కార్యక్రమం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీనివాస్ నగర్ సమీపంలో ఉన్న విశాల్ మార్ట్ దగ్గరలోని షాహి గౌసే ఆజం ఆసార్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ సుబహాని (దస్తగిరి స్వామి) గ్యార్మీ ఉత్సవాల కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్వామివారి కేశ దర్శనాన్ని ప్రజల సందర్శన కోసం ఉంచారు. స్వామి వారి కేశ దర్శనాన్ని వారు చేసుకున్నారు. అనంతపురం నగరంలో గత కొన్నేళ్ల నుంచి స్వామివారి ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. నిర్వాహకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కర్నూలు నుండి హజరత్ సయ్యద్ ఖమర్ పీర్ ఖాదరి ప్రత్యేక దువా కార్యక్రమం మరియు తెహరిక్ ఫైజానే ఉమర్ ఫరూక్ అధ్యక్షులు అయినటువంటి హజరత్ హసన్ రజా ద్వారా ప్రత్యేక దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోజన సదుపాయాన్ని కల్పించడంతో కుల మతాలకు అతీతంగా ఉత్సవంలో పాల్గొని స్వామివారి ప్రత్యేక కృపను అందరూ పొందారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసాక్, కమల్ భూషణ్, షాహే గౌసే ఆజం కమిటీ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, సెక్రటరీ నవీద్ ఖాన్, ట్రెజరర్ అబ్దుల్ సమీ, మహబూబ్ బాషా, నిసార్, హుస్సేన్, మొహమ్మద్ ఆసిఫ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న కదిరయ్య స్వామి ఆలయంలో అన్నదానం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలోని చిన్నకదిరయ్య స్వామి ఆలయంలో శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో హాజరైన భక్తులకు హంపాపురం నివాసి నంబూరి రంగనాయకులు, ఈశ్వరమ్మ, సాయి గణేష్, మేఘన అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మరూరు సహకార సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, తెదేపా నాయకుడు కేశవ, మాజీ డీలర్,సూరి, కేశవ, నారాయణస్వామి స్థానికులు పాల్గొన్నారు.





## బెల్టు పై చంద్రబాబు ఆదేశాలు బేఖాతరు

**బెల్టు తీస్తా... నేమకల్లు లో చెప్పిన ముఖ్యమంత్రి**

**పట్టణం , గ్రామాల్లో పోటాపోటీగా బెల్టుషాపులు**

**ప్రతి షాపు నుండి నెలనెలా వసూళ్లు**

**మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఎక్కడైనా బెల్టు షాపులు వెలిశాయో" బెల్టు తీస్తా " అని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గత ఏడాది డిశంబర్ 1వ తేదీన బొమ్మనహాళ్ మండలం నేమకల్లు బహిరంగ సభలో చెప్పిన మాటలను రాయదుర్గం నియోజకవర్గంలోని ఎక్సైజ్ అధికారులు బేఖాతరు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నియంత్రించామని ప్రభుత్వం చెటుతున్నప్పటికీ గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. ప్రతి గ్రామంలోను ఐదారు బెల్టుషాపులున్నాయి. దీంతో నిరుపేదలు, కూలీలు మద్యానికి బానిసలై రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. అనారోగ్యంతో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. కుటుంబయజమానిని కోల్పోయి ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మద్యానికి బానిసలైన వారు తాగడానికి డబ్బులివ్వమని భార్య, పిల్లలను వేధిస్తున్నారు. ఇవ్వకపోతే విచక్షణ కోల్పోయి చివరకు ప్రాణాలు కూడా తీస్తున్నారు. అలాగే యువత కూడా మద్యం తాగడం ప్యాషన్ గా భావించి, చివరకు బానిసలై బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారు.

**ఎక్సైజ్ పోలీసుల సలహాతోనే:** లైసెన్స్ పొందిన షాపు ద్వారా బెల్టు నిర్వాహకులు మద్యం తీసుకెళుతున్నారు. మద్యం షాపుల యజమానులు ఎక్సైజ్ పోలీసుల సలహాతో బాటిళ్లపై లేబుల్ తొలగించి ఇస్తున్నారు. ఇలా చేస్తే ఏ షాపు నుండి సరాఫరా చేసింది తెలియదు. ఎవరైనా సమాచారం ఇస్తే మద్యం బాటిళ్లు తీసుకెళుతున్న వ్యక్తి పై మాత్రమే కేసు నమోదు చేస్తున్నారు. షాపులపై కేసులు పెడితే నెలవారీ మామూళ్లు ఆగిపోతాయని , వాటి నిర్వాహకుల జోలికి మాత్రం వెళ్ళరు. షాపుల నుండి తెచ్చిన మద్యం బాటిళ్ల పై వున్న ఎమ్మార్పీ ధర కన్నా రూ.20 నుండి 40 ల వరకు అధికంగా అమ్ముతూ బెల్టుషాపు నిర్వాహకులు మద్యం మాఫియాగా తయారువుతున్నారు. బెల్టుషాపుల విషయం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులకు తెలిసినా... అవునా ? నిజమా? అని అమాయకత్వం ప్రదర్శిస్తుండడం శోచనీయం.

**మరింత సమగ్ర సమాచారంతో రేపటి కథనం**

**ఐదు మండలాల్లోను విచ్చలవిడి అమ్మకాలు:** నియోజకవర్గంలోని రాయదుర్గం ఎక్సైజ్ శాఖ పరిధిలోని పట్టణంలో 6 షాపులు, రూరల్లో 1 షాపు, గుమ్మగట్ట మండలంలో 2 షాపులు, డి.హీరేహాళ్ మండలంలో 1షాపు లైసెన్స్ షాపులు ఉండగా, అనుమతులు లేని షాపు 1 ఉంది. అలాగే కణేకల్లు ఎక్సైజ్ పరిధిలో కణేకల్లు మండలంలో 3 షాపులు, బొమ్మనహాళ్ మండలంలో 2 లైసెన్స్ షాపులు ఉండగా, మరొకటి అనుమతి లేని షాపు ఉంది. ఈ షాపుల ద్వారా అన్ని గ్రామాల్లోను ఇబ్బడి ముబ్బడిగా బెల్టుషాపులు దర్శనమిస్తున్నాయి. అలాగే పట్టణంలోని డాబాల్లో సైతం విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. బెల్టు షాపులు నిర్వహించడం కోసం ఒక్కో షాపు నుండి నెలకు ఓ రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తతంగం అంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ప్రత్యేక బందాన్ని పంపి, తనిఖీలు చేయిస్తాం



**నాగమద్దయ్య, డిప్యూటి కమీషనర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్.**

నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనం పై జిల్లా కేంద్రం నుండి ప్రత్యేక బృందాలను పంపి, తనిఖీలు చేయిస్తాం. ఎక్కడా బెల్టు షాపులు లేకుండా చూస్తాం. షాపుల నుండి నెలనెలా వసూళ్లు చేస్తున్నారనే అనేది ఉండదు. అయినా ఆ ఆరోపణలపై కూడా విచారణ చేయమని ఎక్సైజ్ సూపరింటిండెంట్ ను ఆదేశించాం.





## ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

**ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయల లబ్ధి**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్ , ఎమ్మెల్యే శ్రావణి శ్రీ**

**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** మరో హామీని నెరవేరుస్తూ.. "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ప్రారంభం సందర్భంగా శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రం దగ్గరలో చెరువు వద్దనున్న ముసలమ్మ కట్ట నుంచి ఆటోల ర్యాలీని పచ్చజెండా ఊపి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తదితరులు ప్రారంభించారు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి సచివాలయం వరకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఎంపీపీ సునీత, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిస్టిక్ మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల, సచివాలయం – 1 వద్ద నిర్వహించిన "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గాలలో కూడా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం జరుగుతోందన్నారు., సింగనమల నియోజకవర్గంలో 1,643 మంది ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికి 15,000 రూపాయలు చొప్పున 2 కోట్ల 46 లక్షల 45 వేల రూపాయల నిధులను నేరుగా బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రతి వర్గం సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటోడ్రైవర్ల సేవలో.. పథకం అమలు చేయడం పట్ల ఆటో యూనియన్ తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలకు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు ఆటో డ్రైవర్లతో గ్రూప్ ఫోటో దిగారు.

## ప్రకృతి ఉంటేనే... మనం ఉంటాం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పోషణ మాసొస్తవాల్లో భాగంగా పట్టణంలోని కత్తలగేరీ అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో తల్లులతో కార్యక్రమంను నిర్వహించారు. వాయు, నీరు, నేల కాలుష్యం తగ్గించే చర్యల్లో పాల్గొంటామని, పక్షులు, జంతువులు మరియు ప్రకృతిని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు శాంతి, ఎస్ నాగమణి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు ఆర్థిక సహాయం..

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించి నెరవేర్చిన మరో హామీ అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. తాను టీచర్, లెక్చరర్ గా పనిచేసి ఈ స్థాయి కి వచ్చానన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని, అదేవిధంగా మన నుండి మన పిల్లలకు కూడా క్రమశిక్షణ వస్తుందన్నారు. ఎప్పుడు ఏ సమస్య ఉన్న జిల్లా రవాణా శాఖ ను సంప్రదించవలసినదిగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సింధూర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి15 నెలలు కావచ్చిందని ప్రతి ఒక వర్గాన్ని కలుపుకుంటూ కుటుంబానికి మంచి చేస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లను గుర్తించలేదని బాధపడే వారని, కానీ కూటమి ప్రభుత్వంలో వారిని గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలో 100% లో 4 శాతం శాతం



ఆటో డ్రైవర్లు ఉన్నారని, వెహికల్ ట్రాన్స్పోర్ట్ దిశలో 20% ఆటోలు ఉన్నాయని చెప్పవచ్చునన్నారు. మీరందరూ బాగుంటేనే సమాజం కూడా బాగుంటుందని, ఇచ్చిన డబ్బులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 1076 మందికి దాదాపు1.60 కోట్ల రూపాయలను ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ నేడు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో" ఎంతో మంచి కార్యక్రమమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పేద ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అనేక రకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా మెగా చెక్కును పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్, పత్తి చంద్రశేఖర్, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

# ఎస్పీ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..



**మడకశిర మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను శనివారం జిల్లా కేంద్రం పుట్టపర్తి లోని ఎస్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎస్పీ సతీష్ కుమార్ కు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నా..

### ఎమ్మెల్యే కందికుంట

**- అన్ని వార్డుల అభివృద్ధి చెందాలి - 34వ వార్డులో సీసీ రోడ్డు పనులకు చేసిన ఎమ్మెల్యే కందికుంట, ఎంపీ పార్థసారథి**



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్నా లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆ దిశగానే కదిరి పట్టణ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని 34వ వార్డు రివర్స్ కాలనీ నందు ఎంపీ నిధుల ద్వారా నిర్మితమవుతున్న సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపురం ఎంపీ ఎమ్మెస్ పార్థసారథిలు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కదిరి మున్సిపాలిటీ అవినీ తిలో కూరుకుపోయిందని, కదిరి అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళిక లు తయారుచేసి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వార్డులు సమంగా అభివృద్ధి చెందాలని, అలాగే కదిరి పట్టణం మరింతగా విస్తరించాలన్న ఆకాంక్షలతో ఆ దిశగా కృషి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి చెందడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగానే ప్రజలను ఉద్దేశించి ఎంపి పార్థసారథి సైతం మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థ సారథి, జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, టిడిపి కార్య నిర్వాహక రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏమండీ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పలువురు నాయ కులు పాల్గొన్నారు.







# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైఎస్ జగన్

**ప్రతిపక్ష హొదా ఇవ్వాలని కాలం వెళ్లబుచ్చుతున్న జగన్**

**15000 జమ కావడంతో వర్షం వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు**

**మోడీ పాలన లో ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత**

**కదిరిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన ఎంపీ ఎమ్మెస్ పార్థసారథి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్:** గత వైసిపి పాలనలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు జగన్మోహన్ రెడ్డి పాల్పడ్డారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. శనివారం కదిరి పట్ట ణంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ విజయోత్సవ ర్యాలీ లో నిర్వహించగా.. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆలోచన, విజ్ఞతతో భారతదేశం ప్రపంచం లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దా రని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కొనియాడారు. జిఎస్టి2.0 లో పెను మార్పు లు తీసుకు రావడం జరుగుతుం దన్నారు. వన్ నేషన్ వన్ ట్యాగ్ నినాదంతో సరళి కృతమైన ఆర్థిక విధానాన్ని తీసుకు రావడం జరిగింద న్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక బల మైన శక్తిగా ఎదగాల న్నదే ప్రధాన మంత్రి ఆలోచన అని తెలిపారు. గతంలో జిఎస్టి నాలుగు స్లాబ్లు ప్రస్తుతం జీఎస్టీ 2.0 తో రెండు స్లాబుల వ్యవస్థ తీసుకొ చ్చినట్లు పేర్కొన్నారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ పరికరాల, ఎరువుల ధరలుతగ్గా యన్నారు. కార్ల ధరలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ధరలు కూడా సామాన్యునికి అందుబాటులో వచ్చా యన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజల కోసం పనిచేస్తు న్నాయన్నారు. కాగా జగన్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు జరిగిన అన్యాయం మరిచిపోవద్దన్నారు. ఉపాధ్యాయులతో మద్యం దుకాణాల వద్ద మద్యం అందించారని, మాది మంచి ప్రభుత్వమని, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఏనాడు ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు రాలేదన్నారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగుల జీవితాల్లో వెలుగు వచ్చిందని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి జరుగుతున్నదన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, హిందూపురం ఎంపీ ఎంఎస్ పార్థసారథిలు ప్రారంభించి కదిరి పట్టణంలో ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్హులైన ఆటో డ్రైవర్ల ఖాతాలో రూపాయి 15,000 జమ చేయడం జరిగిందని, ఎన్నికల్లో మాట ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్లను ఆదుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం ను ఎమ్మెల్యే తో పాటు ఆటో డ్రైవర్లు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షా దున్నిసా, కూటమి నాయకులు బంగారు కృష్ణమూర్తి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, బండారు మనోహర్ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో' స్కీం ప్రారంభించిన సీఎం

### సంఘీభావంగా ఆటోలతో ర్యాలీ నిర్వహించిన ఆటో డ్రైవర్లు





**పెనుకొండ మేజర్ న్యూస్:** ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల ఖాతాల్లో రూ.15,000/ చొప్పున ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. డ్రైవర్లకు ఆర్థిక సాయం కింద 'ఆటో డ్రైవర్ల సేవలో' పేరుతో కొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,90,996 మంది డ్రైవర్లకు ఈ లబ్ధి చేకూరనుంది.అదేవిదంగా పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 761 మంది 11,415,000 ( ఒక కోటి పద్నాలుగు లక్షల పదిహేను వేళ రూపాయలు ) మందికి లబ్ది చేకూరగ నేడు సంఘీభావంగా పెనుకొండ లో లిరాష్ట్ర మంత్రి సవితమ్మ గారి ఆదేశాలతో వై జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీ గా బయలు దేరి అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ, ఆర్డీవో ఆనందరావు డీఎస్పీ నర్సింహప్ప గారు ఆర్టీవో అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు ,నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బత్తల హరిప్రసాద్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా



**కదిరి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ బత్తల హరిప్రసాద్ ను నియమించడం జరిగింది. శనివారం డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా పూలమాలవేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రణీత్ కుమార్ రెడ్డి, ఏ హసాన్, బాబా ఫక్రుద్దీన్, జాకీర్, రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలోనూ నగర శివారులలోని, ఇళ్లలో దొంగతనాలు చేస్తూ హల్చల్ చేస్తున్న దొంగలు.



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని చెరువు కట్ట కింద, దక్షిణామూర్తి నగర్లో రెండు ఇళ్లలో దొంగలు చోరీ చేశారు. అనంతపురం నగరంలో గత కొంతకాలంగా దొంగతనాలు చేస్తూ ఉండడంపై పోలీసులు గట్టిగా ఏర్పాటు చేసినప్పటికీ దొంగలు తమ చేతివాటం, చూపుతున్నారు, పోలీసులు ఎంతటి అవేర్నెస్ చేసినప్పటికీ , తమ ఊర్లోకి వెళ్లే ముందు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడం పై పోలీసులు తల్లలు పట్టుకుంటున్నారు.దొంగలు మాత్రం తమ సత్తా చాటుతున్నారు. 10 తులాల బంగారం పోయిందని బాధితులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినట్టు సమాచారం .

# ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి ఈ పథకం పుట్టింది

**- మీ నుంచి ఆశించేది మీ మద్దతు, అభినందనలు మాత్రమే**
**- పరిటాల శ్రీరామ్**





**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి పుట్టిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఈ పథకం జనసేన నాయకులు రేగటిపల్లి మధుసూదన్ రెడ్డి, మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ లతో కలిసి పరిటాల శ్రీరామ్ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుంచి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్, శేఖర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రవాణాశాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో 1130 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ.1.69కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారి కష్టాలు చూసి సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. అలాగే ఇప్పుడు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టాన్ని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ స్వయంగా చూశారన్నారు. అందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా చేయూతనందించాలన్న ఉద్దేశంతోనే పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. ఈరోజు ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం అన్నది చాలా ఉపయోగపడుతుందన్నారు. దీనిపై డ్రైవర్లు కూడా సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఆర్డీవో మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, అంబటి అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోట పెంపకం..

# పర్యావరణ పరిరక్షణలో మన వంతు



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని ఆత్మకూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆత్మకూరు గ్రామంలోని రైతు ఆదినారాయణ పొలం లో, శనివారం పర్యా వరణ పరిరక్షణలో భాగంగా మామి డి మొక్కల నాటే కార్యక్ర మాన్ని ఎంపీడీఓ వెంకట రంగా రావు లాంఛనంగా ప్రారంభించారు.మొక్కలు నాటే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను, అవి పర్యావరణానికి అందించే మేలును ఎంపీడీఓ వెంకట రంగారావు ఈ సందర్భంగా వివరించారు. పర్యావరణ సమతుల్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం మనందరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ అనిల్ కుమార్ రెడ్డి, టీఏ అనురాధ, వెంకటకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వతేజ, డీలర్ దామోదర్ పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు ముసుగు శ్రీనివాసులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాములమ్మ హాజరై, మొక్కలు నాటే అంశంపై ప్రజలను ప్రోత్సహించారు. రైతు ఆదినారాయణ వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ పొలంలో మామిడి మొక్కలను నాటడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమం హరిత హారం లేదా స్థానిక ప్రభుత్వ పథకాలలో భాగంగా నిర్వహించబడిందని, ఈ రకమైన కార్యక్రమాలు మండలంలో మరింత విస్తృతం కావాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం-టిడిపి నేతలు**



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని టిడిపి నేతలు పేర్కొన్నారు మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ పంచాయతీలో ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభోత్సవానికి పంచాయతీ నుంచి పట్టణంలో మార్కెట్ యార్డ్ లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలల కాలంలో ప్రతి బిడ్డకు ప్రతి కులానికి ప్రతి మతానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని పేర్కొన్నారు ఆటో కార్మికుల కోసం ప్రారంభమైన ఆటో డ్రైవర్ల సేవా పథకం ద్వారా ఆటో క్యాబ్ మ్యాక్సీ డ్రైవర్లకు 15000 ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తా సూర్యనారాయణ, మోపురి రామ్మోహన్,, తిరువీధుల జయచంద్ర, పురు షోత్తం,మస్తానప్ప, సత్యమయ్య యాదవ్, మలసాని వెంకటరమణ. సాకే మల్లేష్ రామంజి ఆటో డ్రైవర్లు పవన్, రాము ,నాగప్ప, నాగరాజు,అదేప్ప తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఆధార్ సంబంధిత

# సేవలను వినియోగించుకోండి..

**రాజేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్**
**జాతీయ తపాలా వారోత్సవాలు 2025 సందర్భంగా ఆధార్ క్యాంపులు..**

**రామగిరి మేజర్ న్యూస్:** తపాలా శాఖ వారు అందించే ఆధార్ సంబంధిత సేవలను వినియోగించుకోవాలని ధర్మవరం సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ రాజేష్ మరియు రామగిరి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పేర్కొన్నారు. అక్టోబర్ 6 నుండి 10వ తేదీ వరకు జరిగే జాతీయ తపాలా వారోత్సవాలు 2025లో భాగంగా, తపాలా శాఖ ధర్మవరం హెడ్ పోస్ట్ ఆఫీస్ మరియు ధర్మవరం %=ూ% పోస్ట్ ఆఫీస్, ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) మరియు అప్‌డేట్ సేవలను అందించడానికి గాను అక్టోబర్ 8 నుండి 14, 2025 వరకు డివిజన్ అంతటా ఆధార్ క్యాంపులను నిర్వహించనుంది..ఈ క్యాంపులను ధర్మవరం హెడ్ పోస్ట్ ఆఫీస్ మరియు ధర్మవరం ఆర్ ఎస్ పోస్ట్ ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల పౌరులు ఆధార్ సేవలను సులభంగా పొందగలుగుతారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలలో పౌరులందరికీ ఆధార్ నమోదు జనాభా సంబంధిత మరియు బయోమెట్రిక్ అప్డేట్లు సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఆధార్ నమోదు సేవలు ఉచితంగా అందించబడతాయని అలాగే ఐదు నుంచి ఏడు సంవత్సరాలు మరియు 15 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్లు కూడా ఉచితంగా అందించబడతాయని వారు తెలిపారు. అలాగే తపాలా శాఖ ఆర్థిక చేరికను ప్రోత్సహించేందుకు పోస్ట్ ఆఫీస్ పొదుపు బ్యాంకు ఖాతాలు, పది సంవత్సరాలలోపు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరుచుకునే వెలుసుబాటు కూడా కల్పిస్తోందని కావున ప్రజలందరూ వీటిని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రావుల చెరువులో వేరుసెనగ పంట కోత ప్రయోగాలు

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం మండల పరిధిలోని రావులచెరువు రెవెన్యూ గ్రామంలో మండల సహాయ గణాంక అధికారి కె ఎస్ ఎల్ ఎన్ శర్మ ఆధ్వర్యంలో వేరుశనగ పంట కొత్త ప్రయోగాలు నిర్వహించారు సర్వేనెంబర్ 179బి3సి ఓబుల్ రెడ్డి పొలంలో5ఐ 5 కొలతల ద్వారా పంట కొత్త ప్రయోగాలు చేయగా మూడు కేజీల 300 గ్రాములు దిగుబడి వచ్చినది మరియు సర్వే నెంబర్18ె 1 లోనల్లపురెడ్డి పొలంలో పంట కోత ప్రయోగాలు చేయగా మూడు కేజీల 200 గ్రాములు వచ్చింది ఈ కార్యక్రమంలో విహెచ్ఏ రాజశేఖర్ గ్రామ రైతులు మురళీమోహన్ రెడ్డి వెంకటరామిరెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు

## 99వ ఉరుసును విజయవంతం చేయండి దర్గా కమిటీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల ధర్మవరం సయ్యద్ మహమ్మద్ షా ఖాదర్ వలీ రహమతుల్లా అలై వారి 99వ ఉరిసే షరీఫ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దర్గా కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా దర్గాలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం దర్గా కమిటీ కార్యదర్శి హైదర్ వలీ మాట్లాడుతూ నవంబర్ 7వ తేదీ శుక్రవారం గంధము, నవంబర్ 8వ తేదీ శనివారం ఉరుసు, నవంబర్ 9వ తేదీ ఆదివారం జియారత్, పదవ తేదీ సోమవారం సలాం అండ్ పాత్తేహ అనే కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నవంబర్ 8వ తేదీ శనివారం రాత్రి 9:30 గంటలకు ఆధ్యాత్మిక గురువులచే ఉపన్యాసము భయాన్ అనే కార్యక్రమాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా తెలిపిన రోజులలో నాగపూర్ టీవీ సింగర్ రాఖీ సుల్తాన్, ఆఫ్రిన్ సుల్తానా, రాబియా తాజ్, బెలగాం టీవీ సింగర్ తబ్రీజ్ హయాత్, హైదరాబాద్ టీవీ సింగర్ ఆజం దిల్దార్, రాధిక సంజ రీ, వారిచే కవాలి పాటలు నిర్వహించబడినని తెలిపారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో సురేష్ బాబు, డిఎస్పి హేమంత కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, పట్టణ సిఐలు పాల్గొంటారని తెలిపారు. కావున ఈ ఉరుసు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## నూతన జీఎస్టీతో తోలుబొమ్మలవ్యాపారానికి ఊరట



ధర్మవరంరూరల్, మేజర్ న్యూస్:ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో పేద మధ్యతరగతి వర్గాలతో పాటు వ్యవసాయ, విద్యా, వ్యాపారరంగానికి, తోలుబొమ్మల వ్యా పారానికి ఎంతో ఊరటకలిగించిందని జిల్లా పరిశ్రమలశాఖ జీఎం నాగరాజు, జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ మేరువ చందు పేర్కొన్నారు. శనివారం మండలంలోని తోలుబొమ్మలకు ప్రసిద్ధిగాంచిన నిమ్మలకుంట గ్రామంలో తోలుబొమ్మల కళాకారులతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సూపర్ జీఎస్టీతో తోలుబొమ్మల కళాకారులకు ఎంతమేర లబ్దిచేకూరుతుందో వివరించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతూ గతంలో లెదర్ క్రాఫ్ట్ సంబంధించి తోలుబొమ్మల వ్యాపారానికి 18శాతం జీఎస్టీ ఉండేదన్నారు. ప్రస్తుతం తగ్గింపుతో కేవలం 5శాతమే ఉందన్నారు దీంతో వ్యాపారానికి ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. . ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారి రమేష్ రెడ్డి, ,, వినయ కుమార్ రెడ్డి, టీడీపీ సాంస్కృతిక విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి కుళ్లాయప్ప, అంజనప్ప, దళవాయి తిరుపాలు, జ్యోతి మురళీమోహన్, బానాగరాజు గ్రామ కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన శ్రీ చౌడేశ్వరి దేవి గ్రామోత్సవం

**- అధ్యక్షులు మల్లికార్జున నేత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి 34వ శరన్నవరాత్రుల మహొూత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని హంస పూల పల్లకిలో విద్యుత్ దీపా అలంకరణచే దివ్య రథమునందు అధిష్టితమై, నాదస్వర విద్వాంసుల నాదస్వరముతో సౌభాగమానమైన ధర్మవరం పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, కోశాధికారి మధ్యన లక్ష్మీనరసింహులు, సహకోసాధికారి పూజారి గజేంద్ర, సహకార దర్శి మోహన్ కృష్ణ, డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు

## వైకాపా డిజిటల్ బుక్, క్యూర్ కోడ్ ఆవిష్కరణ

**అమరాపురం మేజర్ న్యూస్ :** అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారని మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎస్ ఈరలక్కప్ప పేర్కొన్నారు. శనివారం అమరాపురం పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్ మరియు నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా నిలవడానికి ఈ డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఇది కేవలం అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయించే వారికి హెచ్చరికగా చట్టబద్ధంగా నడుచుకోవడం కోసం పనిచేసే విధంగా ఉండడం కోసమే ఈ డిజిటల్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తద్వారా కార్యకర్తల సంరక్షణ కోసమే ఇది ఏర్పాటు చేయడమే తప్ప ఎలాంటి కక్ష



సాధింపు కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, మడకశిర తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు ఉప్పరపల్లి శివన్న, మడకశిర బూత్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, అమరాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్, బసవనపల్లి సర్పంచ్ నరసింహామూర్తి తదితర పంచాయతీల నుండి వచ్చిన ఎంపీటీసీలు,సర్పంచులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెస్సార్ జిటీఎస్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎమ్మెస్సార్ జిటి ఎస్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 8 టీంలు పాల్గొన్నాయి. ఇందులో అనంతపురం, పెనుగొండ, హిందూపురం, సోమందేపల్లి నుంచి వచ్చిన టీమ్లు ఈ టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది. ఇందులో మడకశిర జట్టు, సోమందేపల్లి జట్టు ఫైనల్ కు అర్హత సాధించాయి. ఈ ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 2 జరగాల్సిన మ్యాచ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అందుబాటులో లేకపోవడంతో ఫైనల్ మ్యాచ్ నేడు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని అభిమన్యు యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి ముఖ్య కారకులైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , క్రీడాభిమానులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.








## హిందూపురంలో అక్రమ పశురవాణాపై పోలీసుల దాడి

**- 87 పశువులు స్వాధీనం - పోలీసుల అదుపు లో ముగ్గురు వ్యక్తులు**

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో కొంతకాలంగా జరుగుతున్న అక్రమ పశు రవాణా, నిల్వ, వధ, మాంస విక్రయాలపై పోలీసులు, మున్సిపల్ అధికారులు శనివారం సంయుక్తంగా చర్యలు చేపట్టారు. పట్టణ పరిసర ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తి ఫిర్యాదు మేరకు డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆరా తీసి పెద్ద ఎత్తున పశువులను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు డంపింగ్ యార్డ్ ప్రాంతంలో ఓ ప్రైవేట్ ప్రదేశంలో దాచిపెట్టిన దూడలు, ఆవులు, ఎద్దులు కలిపి మొత్తం 87 పశువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. డీఎస్పీ మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సిఐలు జనార్ధన్, అబ్దుల్ కరీం ఘటన స్థలాన్ని పరిశీలించి పశువుల పరిస్థితిని నమోదు చేశారు. స్వాధీనం చేసిన పశువులను స్థానిక గోశాల కు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి ముగ్గురిని అదుపులోకి తీసుకుని 87 పశువులను రక్షించాం. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఈ పశువులను గోశాల కు తరలిస్తున్నారు. స్థలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని తెలిపారు.ఈ ఘటనతో పట్టణంలో కొంత కలకలం రేగింది. స్థానికులు పోలీసుల తక్షణ చర్యలను అభినందించారు. అక్రమ పశు రవాణాపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరుతున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని స్థానిక పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. వైద్యులు గోవర్ధన్ రెడ్డి ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత శిబిరంలో సుమారు 70 మంది తమ కళ్ళను పరీక్షించుకున్నారు.వైద్య పరీక్షల అనంతరం, కంటి శుక్లాల సమస్య ఉన్నవారిలో 25 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన వారికి కడప లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రోటరీ సభ్యులు ఓబుల్కొండయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్ సభ్యులకు, పుష్పగిరి కంటి ఆసుపత్రి బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

### విగ్రహావిష్కరణలో ఎంపీ, ఎమ్మెల్యే



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. విగ్రహ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. విగ్రహావి ష్కరణ గావించి అనంతరం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహాను భావుడు. ఆయన చూపిన సమానత్వం, స్వేచ్ఛా, న్యాయం మార్గదర్శకాలే నేటి ప్రజాస్వామ్యానికి ఆధారస్తంభాలు అన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడు తూ భారత రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం తన జీవితాన్ని అంకి తం చేసిన మహాను భావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని ఆయన ప్రతిభ, కృషి వల్లే మన దేశానికి ఒక ప్రజాస్వామ్య రాజ్యాం గం లభించింది. కేవలం రాజ్యాంగాన్ని రచించిన మహాను భావుడు మాత్రమే కాదు, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన మహోన్నతుడు.అందరికీ విద్య, సమానత్వం, హక్కు లు సాధ్యమయ్యేలా ఆయన పథకాలు, ఆలోచనలు రూపొం దించారు. ఆయన చూపిన మార్గం నేటికీ కోట్లాది ప్రజలకు ప్రేరణగా నిలుస్తోంది.మనమందరం ఆయన చూపిన సమానత్వం, న్యాయం, సోదరభా వం అనే విలువలను అనుసరించినప్పుడే ఆయన కల నిజమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి విద్యాసంస్థల అధినేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పీవీ పవన్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ రెడ్ శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు భావన్న, పులి కంటి నరసిం హులు, నాయకులు తెలుగు యువత మండలాధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ గోవిందు, సోంపాలెం నాగభూషణం పీజీ మల్లికార్జున మిరాశి వేమ నారాయణ, మాజీ ఎంపీటీసీ రమణయ్య, కృష్ణా నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు నారా యణ, పారేసు, రామాంజనేయులు, రామకృష్ణ, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం టీమ్ సేవాభావం అభినందనీయం : డి.ఎస్.పి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు మండలం, కొక్కంటి క్రాస్లో సేవా భావంతో ఏర్పడిన వందేమాతరం టీమ్ ను కదిరి డి.ఎస్.పి శివ నారా యణ స్వామి అభినందించారు. గత ఆరు సంవ త్సరాలుగా యువకులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రమాద సమయాలలో ఉచిత అంబులెన్స్ ద్వారా గర్భిణీలు, వృద్ధులు, ఆపద లో ఉన్నవారినీ ప్రమా దానికి గురైన గాయ పడిన వారిని తక్షణమే ఆసుపత్రులకు తరలించి కాపాడటం వంటి సేవలు అందించడంతోపాటు వృద్ధాశ్రమాలకు, గర్భిణీలకు పౌష్టికా హారం పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలను ఎలా అరికట్టాలన్న దానిపై సూచనలు, సలహాలు అందజే శారు. ప్రాణాలు తెగించి కాపాడు తున్న వందేమాతరం టీమ్ ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని డి.ఎస్.పి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, వందేమాతరం టీమ్ బాగేపల్లి అశోక్, టీచర్ వెంకటరమణ, బాలు తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## జామియా మసీదుకు నీటి ట్యాంకు వితరణ





**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండలం బండ్లపల్లి గ్రామంలోని జామియా మసీదు కై శనివారం లిగ్నం ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో (ఇమ్రాన్ షాహిద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్) నీటి ట్యాంకును వితరణ గావించారు. కాగా వారు మాట్లాడుతూ మసీదు లో ప్రార్థన నిర్వహించుకోవడానికి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున వస్తారని, ముస్లింల సౌకర్యార్థం నీటి సౌకర్యం కోసమే ట్యాంక్ అను బహుకరించడం జరిగిందని లిగ్నం ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకులు ధర్మవరం అల్తాఫ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఈ దయతుల్లా, జాఫర్, పటాన్ తో పిక్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి, విద్య కోర్సులలో పదో తరగతి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న టెన్త్ విద్యార్థులకు దసరా సెలవులలో భాగంగా 10రోజుల పాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం పి.ఎం.శ్రీ లో భాగంగా సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ రెండు వరకు సమగ్ర శిక్షణ యజమాన్యం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా 20మంది విద్యార్థులకు ఎంపిక చేసుకొని చిలమత్తూరు ఎన్ ఏ ఆర్ సూపర్ మార్కెట్, మదీనా ఫ్యాన్సీ గిఫ్ట్ స్టోర్, గార్మెంట్స్, మిల్క్ డైరీలో రిటైల్ మార్కెటింగ్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులతో పని చేయించి, ఇన్వాయిస్ బిల్, ఎంఆర్పి ధరలు, జీఎస్టి మొదలైన ఎన్నో విలువైన అనుభవాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పాఠశాల నుండి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు వృత్తి నైపుణ్యాల పై మరింత అవగాహన పెంచడానికి ఇంటర్న్షిప్ ఇవ్వడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఒకేషనల్ ట్రైనర్ బి ప్రమీల 20 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికి సర్టిఫికెట్లను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కామక్కపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు కుమార్తె భవానికి అపెండిసైటీస్ తో బాధపడుతున్న విషయంను కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులతో కలసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమజీవులకు
# ప్రభుత్వం చేయూత

**"ఆటో డ్రైవర్ల సేవలో" ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆటో నడుపుతూ కుటుంబపోషణ సాగిస్తున్న శ్రమజీవులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని తేరుబజారులో శనివారం ఆయన ఆటో డ్రైవర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రకటించిన "ఆటో డ్రైవర్ల సేవలో " పథకాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఒక్కో హామీని నెరవేరుస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అందులో భాగంగానే ఆటో కార్మికులకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం 2.65 లక్షల మందికి రూ.265 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం సుమారు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు బళ్లారి రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం నుండి తేరు బజారు వరకు నిర్వహించిన ఆటోల రాలీలో ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చేర్మెన్ హనుమంతరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మండల కన్వీనర్లు హనుమంతు, మోహన్ రెడ్డి, లాలెప్ప, నాయకులు పురుషోత్తం, టంకశాల హనుమంతు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు సంపత్ కుమారి, బండి భారతి , నల్లపూల వెంకటేశులు, పొరాళు ధనార్జున, బీజేపీ నాయకులు అంబాజిరావు, మోడి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సదా ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం నందు ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు బీరప్ప సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ఆటో డ్రైవర్ల తో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నాటినుండి ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు అని స్వయంగా తెలుసుకొని వారికి అండగా నిలవాలని ముఖ్య ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటోడ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించి ఒక్కో లబ్ధిదారునికి రూ.15000లు ఈరోజు వారి అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు అరకొరగా పదివేల రూపాయలు ఇస్తే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.15000లు ఇచ్చిన ఘనత మన సీఎం గారిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు
# లైసెన్స్‌లు తీసుకోండి

**- ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**323మంది లబ్ధిదారులకు లబ్ధి, చెక్కును ప్రారంభించిన ఎమ్మెల్యే**





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వాహనదారుడు లైసెన్సులు తీసుకొని వాహనాలు నడపాలని ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15000లు ఆర్థిక సాయం అందించే, కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కలిసి చెక్కును ఆవిష్కరించి 323 మంది లబ్ధిదారులకు జమ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఈ చిన్న ప్రతి హామీలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు. పట్టణంలోని 323మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని, వచ్చే సంవత్సరం సంక పెరిగేలా వాహన డ్రైవర్లు చూసుకోవడంతో పాటు, ప్రతి వాహనదారుడు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, లైసెన్స్ లేని వాహనదారులపై ఆర్టీవో అధికారులు చూసుకోవాలన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆటోడ్రైవర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలా జీవితాల్లో
# వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

**- పురంలో పెద్ద ఎత్తున ఆటో ర్యాలీ**

**- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ,బాలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం**





**హిందూపురం మేజర్ న్యూస్: –** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో శనివారం కూటమి నాయకులు పట్టణంలో ఆటోవాలా సేవలో కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంజిఎం హైస్కూల్ గ్రౌండ్ నుండి ఆటోల తో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి రహమత్పూర్ సర్కిల్ మీదుగా జై బాలయ్య, జై కుటమి ప్రభుత్వం నినాదలతో ఆర్టీవో కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం ఆర్టీవో కార్యాలయం ముందు మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవ తో హిందూపూర్ పట్టణంలో 908 మంది లబ్ధిదారులకు ఒక కోటి 36 లక్షల రూపాయలు ఆటోవాలా ఖాతాలో పొందుపరచడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఖాతాలో రూ .15000 వేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అయితే ఎక్కువ రవాణా రంగం ఉన్నటువంటి హిందూపురం ప్రాంతంలోని జిల్లా రవాణా కార్యాలయాన్ని పుట్టపర్తి కి తరలించడం వల్ల తమ వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలంటే ఇబ్బందిగా మారిందని బాలయ్య బాబు చొరువ వహించి తరలిపోయిన కార్యాలయం తిరిగి హిందూపురం లోనే ఉంచాలని వినతిని అందించారు. సమావేశం జరుగుతుండగానే ఆటోవాలా ఖాతాలో 15000 జమ కావడంతో వారు సెల్ఫోన్లో చూపిస్తూ హర్ష ఆనందాన్ని వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్నారు .అదేవిధంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు .తదనంతరం ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నమూనా చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ ,పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ ,రూరల్ ,లేపాక్షి ,చిల్మత్తూరు మండల కన్వీనర్ లు రాము, అభిషేక్, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు ,మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు జయప్ప, చంద్రశేఖర్ యాదవ్ ,భేవనహళ్లి ఆనంద్ ,పరిమళ ,శ్రీదేవి, డైమండ్ బాబా , సింగల్ విండో అధ్యక్షులు చెన్నమ్మ ,నరసింహులు ,శంకర్ బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు రామాంజనమ్మ, దేమకేతే పల్లి అంజనప్ప, రంగారెడ్డి ఆర్ఎంఎస్ షఫీవుల్లా, అమర్నాథ్ ,భాస్కర్ ,నెట్టప్ప, మంగేష్, మురళీ దేశాయి, అజ్మతుల్లా, మోదా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

## సబ్ డివిజనల్
# పోలీసు కార్యాలయం వార్షిక తనిఖీ!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ప్రాపర్టీ అఫెన్సెస్ , రికవరీ శాతం, గ్రేవ్ యూ.ఐ, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసులను ఎస్పీ సమీక్షించారు. చోరీల కేసుల్లో రికవరీలు పెంచాలని ఎన్ఫోర్స్ మెంటుపై దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన ఫోక్సో కేసుల నియంత్రణలో భాగంగా విద్యా సంస్థలు, ఎస్సీ ఎస్టీ కేసులు అధికంగా ఉన్న గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ కాలనీలకు వెళ్లి చట్టాలపై అవగాహన చేయాలి. ఎస్సీ ఎస్టీలు ఎవరూ అణచివేతకు గురికాకుండా బాధితులుగా మిగలకుండా పని చేయాలి అనిమట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీవెంకటేశులు, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్ ఉన్నారు.

# కులగణన తరువాతనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

## జిల్లా స్థాయి సదస్సులో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. జన గణనలో కుల గణన చేపట్టాలని, బీసీ కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో సీట్లు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజాసంఘాలతో కలిసి నగరంలో రామ్ నగర్ లోని రాయల్ ఫంక్షన్ హాలులో జిల్లా స్థాయి సదస్సు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసరి శంకర్రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించారని, ఎస్సీ ఎస్టీ కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తున్నారు అన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మంత్రి చంద్రబాబు నాయుడుకు కుల గణన పై విజ్ఞప్తి చేస్తున్నామని, జన గణనలో కులగన చేపట్టాలని, సంక్షేమ కార్యక్రమాలలో ఆర్థిక స్థితిగతులు అనుసరించి ఆయా వర్గాలు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. రాష్ట్రంలో మూడు నాలుగు మాసాలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తుందని, అందులో జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 26 జిల్లాలలో సదస్సుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కుల సంఘాలు రాజకీయ పార్టీలో ప్రజా సంఘాలను కలుపుకొని చలో అమరావతి పిలుపునిస్తామన్నారు. అవసరమైతే చలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సదస్సులో జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, మాజీ మేయర్ రాకే పరశురాం, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, వైయస్సార్సీపీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు రమేష్ గౌడ్ ,ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు సాకే హరి వడ్డెర సంఘం నాయకులు వడ్డే జయంత్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ ,సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు దాదా గాంధీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ఆర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్వయుజ మాసం ద్వాదశి సందర్భంగా అన్నవర స్వామి కళ్యాణం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశిలలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా ఆశ్వయుజ మాసం శుక్ల పక్షంద్వాదశి నాడు ఈ దినం శ్రీ రమ సహిత సత్య నారాయణ వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సత్య నారాయణ వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం, విశ్వక్షేన ఆరాధన రమా సహిత సత్యనారాయణ వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, భూపాలం కిషోర్, దేవేంద్ర, రాఘవేంద్ర, గాజుల శ్రీదేవి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వేణు రెడ్డి



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల మానేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ కార్యకర్త చంద్రశేఖర్ గుండెపోటుతో శుక్రవారం నాడు మృతి చెందడం జరిగింది ఈ విషయమై హిందూపురం సమన్వయకర్త దీపిక భర్త వేణు రెడ్డి చంద్రశేఖర్ కుటుంబాన్ని శనివారం నాడు పరామర్శించడం జరిగింది ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని పేర్కొన్నారు చురుగ్గా పార్టీ కార్యక్రమంలో పాల్గొనే వారన్నారు చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని సానుభూతి తెలిపి, కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ నిసార్, బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు రఘునాథ్ రెడ్డి, శంకరప్ప, ఎంపీటీసీ నాగరాజు, సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్, క్రిష్టప్ప, నాయన పల్లి తిప్పన్న, చోళ సముద్రం వైస్ సర్పంచ్ చంద్రమో, మైనార్టీ సెల్ అన్సార్, రామంజి, ఫక్రుద్దీన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆటో డ్రైవర్లు పూల హారాలు వేసి నివాళులర్పించారు అనంతరం పాలాభిషేకం చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన వాటితోపాటు మరిన్ని పథకాలు అమలు చేస్తున్నారని వాపోయారు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు, వైసిపి నాయకులు గతంలో ఎద్దేవా చేస్తుండేవారని మా నాయకుడు ఇస్తున్న పథకాలను చూసి ఇప్పుడు నోరు వెళ్ళబెట్టుకోలేకుండా ఉన్నారన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, ఈడిగ రమేష్, గలిబిపల్లి శివశంకర్, మంజునాథ్, సిటీ ఆంజనేయులు, గోవిందు, బసవన్నపల్లి రవి, తిప్పారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట వడ్డెర సంఘం డైరెక్టర్ శ్రీదేవి



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ శ్రీదేవి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్ఎస్ రాజుకు, గుండుమల తిప్పేస్వామి కి వారు శాలువాకప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మాజీ మార్కెటెడ్ చైర్మన్ వడ్డే రఘురామ్, పట్టణ కన్వీనర్ నాగరాజు, కాంట్రాక్టర్ బాబు, అడ్వకేట్ నాగరాజు, రామచంద్ర, రమేష్ మంజునాథ్, గంగాధర్, నాగార్జున తదితరులుపాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా నాయకులు

### పయ్యావుల శ్రీనివాసులు, శ్రీధర్ చౌదరి



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జోడి లింగాలశ్రీసంగమేశ్వర స్వామి ఆలయం సన్నిధిలో శనివారం జరిగిన, తెలుగుదేశం పార్టీ నాయకులు చోళసముద్రం ఎరికల ఈశ్వరయ్య కుమారుడు రాజు, శ్రీలక్ష్మి వీరి వివాహ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి. ముఖ్య అతిథులుగా పాల్గొనినూతన వధూవరులను ఆశ్వర్దించారు. ఈ వివాహ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ మండల కన్వీనర్, చోళ సముద్రం మురళి, ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య. చోళ సముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, అరవకూరు పుట్టానరేష్, చోళ సముద్రం చంద్రబాబు నాయుడు, వన్నూరప్ప,నాగభూషణం, నటరాజ తదితరులు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వరదవులను ఆశీర్వదించారు.

## 6న మహా ధర్నా వాయిదా

### ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డిటి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని దివ్యాంగ సంఘాలు, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 6న జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటీ సేవలు వెలకట్టలేనివని.. పేదరిక నిర్మూలన, విద్య, వైద్య, గృహ నిర్మాణ రంగాలలో ప్రభుత్వాలతో సమానంగా సేవలందించారని, దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి చదువులు చెప్పిస్తున్నారని, ఆర్డిటి మానవత్వంతో సేవలందిస్తుందని.. అలాంటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా నిలుపుదల చేయడం అనంత ప్రజలు జీర్ణించుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కాలయాపన చేయకుండా పేదల సంస్థ ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ వెంటనే చేయాలని ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి రాజేష్, శింగనమల నియోజకవర్గం అధ్యక్షులు నామాల ఈశ్వర్, మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సేవ అధ్యక్షులు యల్లుట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ రసూల్ మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఎం సీనియర్ నాయకులు టీఎన్ రసూల్ మృతి కమ్యూనిస్టులకు తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఓబులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని టి.ఎన్ రసూల్ మృతదేహానికి సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు సహా, పలువురు జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ కామ్రేడ్ రసూల్ చివరిదాకా కమ్యూనిస్టు విలువలకు నిలబడి, పేద ప్రజల కోసం అనేకమైన ప్రజా ఆందోళనలు నిర్వహించారని తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు గుడిసెలు వేసి అనేకమంది పేదలకు నివసించడానికి వీలు కల్పించారని తెలిపారు. ప్రజా ఉద్యమాలలో రసూల్ ఎన్నో కేసులను ఎదుర్కొన్నారని తెలిపారు. అక్షరాస్యత ఉద్యమంలో కళాకారునిగా వచ్చి సిపిఎం పార్టీ నిర్మించడంలో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు ఆశయాలను సాధించడం అంటే పేదల నివసించడానికి కూడు గూడు నీడ కల్పించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, సీనియర్ నాయకులు శివారెడ్డి, గౌసిద్దేశ్వర,ముబారక్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ప్రసూన, డాక్టర్ వీరభద్రయ్య, ప్రకాష్, వెంకటనారాయణ, వలి, రాయుడు, రాజు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## భాషాపండితుల పదోన్నతుల పై హర్షం

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా డి ఇ ఓ పూల్ లో ఉన్న 1209 మంది భాషా పండితులకు తెలుగు స్కూల్ అసిస్టెంట్ లు గా పదోన్నతులు కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపడం హర్షనీయం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలనుండి బాషాపండితులకు శాశ్వత స్థానాలు లేకపోవడం వల్ల డి ఇ ఓ పూల్ లో ఉండి ఒకచోట పని చేస్తూ మరొకచోట జీతం తీసుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతం లో జరిగిన బదిలీల్లో భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (పి ఎస్ హెచ్ ఎం) పోస్ట్ లో నియమించారని ప్రస్తుతం అదే పోస్ట్ లో కొనసాగుతూ తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతులు ఇవ్వడం సంతోషకరం అని ఇందుకు సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు కి ధన్యవాదాలు తెలిపారు. గతం లో భాషపండితుల పదోన్నతుల విషయం లో ఎస్ ఎల్ టి ఎ రాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్య, ఆదిశేషయ్య లతో కలిసి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ని కలవడం జరిగిందని, ఆ రోజే భాషా పండితులకు సంబంధించిన ఫైల్ ను తెప్పించుకొని వీలయినంత త్వరగా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఇచ్చిన స్పష్టమైన హామీ ఫలితంగా ఈ రోజు పదోన్నతులు రావడం జరిగిందన్నారు.

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను

### మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు రైతు నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ జేఎస్పీ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన రాప్తాడు నియోజకవర్గం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హాజర య్యారు. ఈ సందర్భంగా తెలుగు రైతు విభాగం రాప్తాడు నియోజకవర్గ నాయకులు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొనేందుకు విచ్చే సిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు పంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా స్వాగతం పలుకుతూ ఎక్కడ చూసినా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ వన్నూరు వలి, టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శనివారం ఉదయం మారువేషంలో వెళ్లి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తలకు టోపీని ధరించి, ముఖానికి మాస్క్ వేసుకొని, మారు వేషంలో ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రోగుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి మారువేషంలో వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చూసి రోగులు నివ్వేర పోయారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగుల పరిస్థితిని గతంలో ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రస్తుతం. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రోగుల బాగోగులను అడిగి తెలుసుకోవడం ద్వారా నియోజకవర్గ ప్రజల నుండి ఎమ్మెల్యే కు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామ పంచాయతీ కొండాపురం గ్రామంలో అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త సకల నాగరాజు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి శనివారం నాగరాజు పార్థివదేహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మానవతాదుకృథంతో కుటుంబపెద్ద దహనసంస్కరణల ఖర్చులకు రూ. 10,000 ఆర్థిక సాయంను రామలింగారెడ్డి అందజేశారు. భవిష్యత్తు లో వారి కుటుంబ సభ్యులకు నా తరుపున టీడీపీ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లతో కలిసి కేక్ కట్ చేసిన కూడేరు గ్రామ పంచాయతీ సర్పంచ్, లలితమ్మ, కడదరగుంట గ్రామ తెదేప నాయకులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని కడదరగుంట ఆటో డ్రైవర్లు కలిసి కూడేరు సచివాలయం యందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ వాహన మిత్రలకు రాష్ట్ర ప్రభుత్వం 15000 రూపాయలు చొప్పున వాహన మిత్ర లబ్ధిదారులు వారి అకౌంట్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఆటో వాహన మిత్రుల తో కలిసి కేక్ కట్చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ ఆటో డ్రైవరులందరికి ప్రతి ఏటా రూ.15,000/- ఆర్థిక సాయం. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వ ఇచ్చిన మాట ప్రకారంగా అమలు చేసిందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఇందుకు కారణం చింత శుద్ధితో అమలు చేయడం ద్వారా ఇందుకు నిదర్శనం అని తెలిపారు. కూడేరు మండలం కడద రకుంట వాహన మిత్ర ఆటో డ్రైవర్లు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పయ్యావుల శ్రీనివాసులు, గుందారపు శ్రీధర్ చౌదరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి రుణపడి ఉంటామని ఆటో డ్రైవర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు ఎంపీడీవో కుళ్ళాయి స్వామి, సర్పంచ్ లలితమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్, భారతి, గంటముక్కల రమేష్, వడ్డే తిమ్మప్ప, తూర్పు సీమ ఆది నారాయణ, మాజీ సర్పంచ్ ఓబుల్ పతి, గొల్ల అంజి, ముప్పారపు వెంకట్ నాయుడు, సన్న వాహన మిత్ర డ్రైవర్స్ శివానంద, చైతన్య, పరంధామ, అమర్నాథ్, కదదరకుంట గ్రామం ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కష్టాల పాల్జేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నమ్మొద్దు వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరకొరగా అమలు చేసిన పథకాలలో కూడా కొర్రీలు పెట్టి కోతలు విధించి ప్రజలను కష్టాల పాల్జేస్తున్న వంచన ప్రభుత్వాన్ని నమ్మొద్దని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు వివరించారు. పట్టణంలోని 25, 26వ వార్డుల్లో శనివారం సాయంత్రం నిర్వహించిన" బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చేస్తున్న మోసాలను ఆయన ఇంటింటికి వెళ్లి గుర్తు చేశారు. మూడింతల విద్యుత్ రేట్లను పెంచడం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం, సక్రమంగా పంటలు పండించుకోవడానికి సకాలంలో ఎరువులు ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వం అన్ని విధాల విఫలం చెందిందనడానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర అయినా వితంతువులకు పింఛన్ ఇవ్వలేదని ఆరోపించారు. భర్త చనిపోతేనే.... అతనికిచ్చే పింఛన్ ను భార్య పేరిట మారుస్తున్నారే గాని, కొత్త పింఛన్ మాత్రం ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతే కాకుండా ఉచిత గ్యాస్ పేరుతో మహిళలను వంచించారన్నారు. ఆ పథకం కొంతమందికి మాత్రమే వర్తించిందనే విషయం రాష్ట్రంలో ఏ మహిళను అడిగినా చెబుతుందన్నారు. "తల్లికి వందనం" సక్రమంగా అమలు చేయక పోయినా... "తండ్రికి ఇంధనం " కార్యక్రమం మాత్రం అత్యంత శ్రద్ధ తో నిర్వహిస్తున్నారని ఎద్దేవాచేశారు. ఎందుకంటే దాని ద్వారా వారి జేబులు నిండుతున్నాయని దెప్పి పొడిచారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా ఇస్తామని చెప్పిన రూ.15 వేలు మీకు పద్దాయా? అంటూ మహిళలను అడిగారు. అలాగే నిరుద్యోగ యువతకు ప్రతినెలా ఇస్తామన్న రూ.3 వేలు మీకెవరికైనా ఇచ్చారా? అంటూ నిరుద్యోగ యువతీ, యువకులను అడుగగా వారు లేదన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్దాలే నని కావున చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం క్యాలెండర్ ప్రకారం నెరవేర్చి మేనిఫెస్టో కు పవిత్రత చేకూర్చారని కొనియాడారు. కావున ప్రజాసంక్షేమ సారథిగా ఖ్యాతి గడించిన జగనన్నను మరవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్ప, 25వ వార్డు ఇంచార్జి గోల్డ్ ఇస్మాయిల్, 26వ వార్డు కౌన్సిలర్ ఫక్రుద్దీన్, పోరాళు గోవిందరాజులు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పోరాళు శివ, నాయకులు మురళీ మోహన్ రెడ్డి, రఘురామ్, చందన రామాంజినేయులు, బషీర్, నిజాముద్దీన్, గంగాధర, ఆనంద్, కార్పెంటర్ బషీర్, మల్లికార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడు కూతురు వివాహానికి ఆర్థిక సహాయం



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** వారందరూ కలిసి చదువుకున్నారు మిత్రుడు మృతి చెందడంతో ఆపదలో ఉన్న సహచర మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని తోడ్పాటున అందించిన మిత్రులు తమ ఔనత్యాన్ని చాటుకున్నారు బుక్కపట్నం కోట వీధిలో నివాసముంటున్న మిత్రుడు షంషీర్ గతంలో దుబాయిలో మరణించడం జరిగింది వీరందరూ 1999 సంవత్సరంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బుక్కపట్నం నందు పదవ తరగతి చదువుకున్నవారే తన మిత్రుని కూతురు వివాహం సందర్భంగా తోటి మిత్రులు అందరూ కలిసి 70 వేల నగదు ఒక రైస్ పాకెట్ ఒక పట్టుచీర తమ వంతుగా సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రావణ్ కుమార్ చంద్ర నారాయణస్వామి రాజా సందీప్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న కదిరయ్య స్వామి ఆలయంలో అన్నదానం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలోని చిన్నకదిరయ్య స్వామి ఆలయంలో శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్ర మంలో హాజరైన భక్తులకు హంపాపురం నివాసి నంబూరి రంగనాయకులు, ఈశ్వ రమ్మ, సాయి గణేష్, మేఘన అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మరూరు సహకార సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, తెదేపా నాయకుడు కేశవ, మాజీ డీలర్,సూరి, కేశవ, నారాయణస్వామి స్థానికులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటును విజయవంతం చేయండి

**- టోర్నమెంట్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఈశ్వరప్ప**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల ఓపెన్ చేసి గవర్నమెంట్ లు నవంబర్ 8వ తేదీ 9వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఈశ్వరప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చెస్ పోటీలు యొక్క వివరాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చెస్ట్ టోర్నమెంట్ యువర్స్ ఫౌండేషన్, హాయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జస్ట్ పోటీలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన చెస్ట్ క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చెస్ పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మొత్తం 60 వేల రూపాయలు విలువచేసే నగదును పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ప్రధమ నగదు బహుమతి రూ.8000లు, రెండవ నగదు బహుమతి రూ.6000లు, మూడవ నగదు బహుమతి రూ.4000లు, నాలుగవ నగదు బహుమతి రూ.3000లు, ఐదవ నగదు బహుమతి రూ.2000లు తదితర నగదుగా ఉంటుందన్నారు. ప్రవేశ రుసుము 600 రూపాయలు ఉంటుందని, ఈ రుసుమును నవంబర్ 8వ తేదీలోగా చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, అనంతపురం జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రవి, ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ సుమన్, హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ హానర్ బుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సుబ్బారావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు చాంద్ భాష సెక్రటరీ జాకీర్ హుస్సేన్, యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, వై కే శ్రీనివాసులు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంత జిల్లాకు మంత్రి సత్య కుమార్ రాక

**- నేటి నుంచి రెండు రోజులపాటు సుడిగాలి పర్యటన**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ నేటి నుంచి రెండు రోజులపాటు ఉమ్మడి అనంత జిల్లాలో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. ఆదివారం ఉదయం 09:00 గంటలకు అనంతపురం ఆర్డీటీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొంటారనీ మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. అదేవిధంగా

?ఉదయం 10:30 నిమిషాలకు బత్తలపల్లి, గంటపురం గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం, కొత్తపేటలో మైనార్టీలు ఏర్పాటుచేసిన 47వ ఉరుసు మహోత్సవం - జియారత్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1:00 గంటకు ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.?సాయంత్రం 4:00 గంటలకు ముదిగుబ్బ, వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన ఆర్.ఎస్.ఎస్ - విజయదశమి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సోమవారం ఉదయం 09:30 నిమిషాలకు ధర్మవరం రూరల్, తుమ్మల గ్రామంలోనీ పాత పంచాయతీ ఆఫీస్ వద్ద సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో, వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారనీ హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి కార్యక్రమానికి కూటమి నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఉదయం 10:150 నిమిషాలకు ధర్మవరం రూరల్, తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన చేసిన లిరైతు సేవాలి కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గంటలకు ధర్మవరం రూరల్, తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన లిఆయుష్మాన్ ఆరోగ్య మందిర్నులి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం రూరల్, తుమ్మల గ్రామంలో ఏర్పాటుచేసిన లిసూపర్ %+ూ% సూపర్ సేవింగ్స్లి కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 4:00 గంటలకు పుట్టపర్తి, జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన లిస్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలి కార్యక్రమంలో పాల్గొంటారు.

## కెంకెరలో కరియమ్మ దేవి, ఆంజనేయస్వామి ఉత్సవాలు

అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 04: మండల పరిధిలోని కెంకెర గ్రామంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో కరియమ్మ దేవి మరియు ఆంజనేయ స్వామి ని ఊరి పొలిమేరలో తీసుకొని వెళ్లి సెమీ చెట్టు కింద ఉత్సవ మూర్తులను కూర్చోబెట్టి విశేష పూజలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయకాలమే వివిధ రకాల అభిషేకములు నిర్వహించి రుద్రాభిషేకము తేలభిషేకము పంచామృత అభిషేకము నిర్వహించి, కరీయమ్మ దేవి ఆంజనేయస్వామికి, ప్రత్యేకంగా పూలతో అలంకరించి వెండి కవచమును ధరించి , మేడ తాళాల మధ్య డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా గ్రామస్తుల వివిధ రకాల మృత్యాలతో దేవాలయం వరకు మేల తాళాల మధ్య ఉత్సాహంతో దాదాపుగా ఐదు సంవత్సరాల నుండి గ్రామస్తుల మధ్య ఐక్యత లేకపోవడం ఈరోజు ఏకతాటిగా కలసికట్టుగా గ్రామస్తులందరూ కలసి ఉత్సవమూర్తులను నేడు ఎంతో ఘనంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు 12 కైవడస్తుల సహాయంతో గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈరోజు కరియమ్మ దేవి మరియు ఆంజనేయస్వామి ని ఊరి పొలిమేర వరకు తీసుకువెళ్లి జంబు సవారి కార్యక్రమం లో భాగంగా జంబి చెట్టుకు గ్రామ ముక్యస్తులు బాణం వేసి, విశేషమైన పూజలు నిర్వహించి గ్రామస్తుల మధ్య ఘనంగా సంబరాలు నిర్వహించినట్టు గ్రామ పెద్దలు తెలిపారు. షామి చెట్టు కింద కూర్చోబెట్టి జంబు సవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, అనంతరం బందజ్జి కుటుంబీకులు అమ్మవారు కరీయమ్మ దేవికి మరియు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించినట్లు బంధజ్జి సేల్స్ డిస్ట్రిబ్యూటర్ సీఈఓ భరత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.



## డాక్టర్ రాకేష్ ను సన్మానించిన కదిరి డిపో ఉద్యోగులు



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి డిపో ఉద్యోగులు ముఖ్యంగా డ్రైవర్ వృత్తి లో వున్న వారికి గుండె పోటు వచ్చే సమస్య ఎక్కువ. ఇలాంటి వారికి మెరుగైన వైద్యం అందించి, ప్రాణాలు కాపాడిన శ్రీ స్వరా హార్ట్ కేర్ డాక్టర్ రాకేష్ ను శనివారం కదిరి డిపో ఉద్యోగులు శ్రీ స్వరా హార్ట్ కేర్ కు స్వయంగా వెళ్ళి ఘనంగా సన్మానించారు. క్లిష్టమైన పరిస్థితులలో వున్న డిపో కార్యదర్శి బైరిశెట్టి కి, హరిమోహన్, కుమారప్ప, బాబుఖాన్, అలీ తదితరు లకు బైపాస్ సర్జరీలు, స్టంట్ లు వేసి, ప్రాణదానం చేశారని హరి మోహన్ తెలిపారు. కదిరి ఆర్టీసీ డిపో ఉద్యోగులన్న రాకేష్ కి ఎనలేని అభిమానం తో వైద్య సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమములో అశ్వర్థమయ్య,రామచంద్ర, హరిమోహన్, బైరిశెట్టి, రామక్రిష్ట, శ్రీనివాసులు, సురేంద్ర, సురేంద్ర రెడ్డి, బాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు.. ప్రజలకు గొప్ప వరం

**- టిడిపి మండల కన్వీనర్ కుచి రాము**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గించడంపై తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కుచి రాము ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు, వినియోగదారులకు గొప్ప వరం వంటిదని ఆయన కొనియాడారు. కుచి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిత్యావసర వస్తువులు, కొన్ని రకాల సేవలకు సంబంధించిన జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. "జీఎస్టీ రేట్లు తగ్గించడం అనేది కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు తీసుకున్న ముందడుగు," అని ఆయన అన్నారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జీఎస్టీ తగ్గింపుతో మార్కెట్‌లో ధరలు తగ్గే అవకాశం ఉందని, ఈ ప్రయోజనాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యాపారవేత్తలు కూడా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేయాలని కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించే ఇటువంటి నిర్ణయాలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ స్వాగతిస్తుందని కుచి రాము తెలిపారు. ధరల స్థిరీకరణకు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ జీఎస్టీ తగ్గింపు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రారంభించి వందనాలు పూర్తి చేసుకొన్నా సందర్భంగా వానవోలు రంగనాథ స్వామి దేవాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త డాక్టర్ దేవరాజ్ స్వామి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ బూర్గుల సుధాకర, ఎస్ఎస్ఎఫ్ కంద ధర్మ ప్రచారక్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా భరతమాత చిత్ర పటానికి పూలమాల వేసి విజయదశమి పండుగ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమనికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సాయినాథ్ రెడ్డి, గంగంపల్లి పూల గంగాధర్, పూల వరుణ్ రాయల్, ఈడిగ బాలకృష్ణ, కే రామచంద్రరావు, వానవోలు ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు లింగమయ్య, అక్కులప్ప, గంగాద్రి, లక్ష్మీనరసమ్మ, రామాంజనమ్మ, ఆలయ పూజారి శ్రీధర్, గ్రామంలోని ప్రజలు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

**- ఆరోగ్య భారతి అఖిలభారత సంఘటన కార్యదర్శి డాక్టర్ మురళీకృష్ణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆరోగ్య భారతి అఖిల భారత సంఘటన కార్యదర్శి (చెన్నై) డాక్టర్ మురళీకృష్ణ, చార్టెడ్ అకౌంటెంట్ పోలా రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ స్థాపించి నూరు సంవత్సరాలు అయిన సందర్భంగా కేశవ నగర్ బస్తి యందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి నూరు సంవత్సరాలు ఆయన సందర్భంగా సంఘం ఎదుర్కొంటున్న సవాళ్లను దేశ విభాగ సమయంలో చైనా ఇండియా యుద్ధం సమయంలో తుపానులు వరదల సమయంలో స్వయంసేవకులు స్పందించిన తీరు, వ్యక్తిని, దేశభక్తి కలిగిన సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ బస్తీ స్వయంసేవకులు, వివిధ గ్రామాలలో గల ఆర్ఎస్ఎస్ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## వికసించే పుష్పం విద్యార్థి

**- డిప్యూటీ డిఇఓ రెడ్డప్ప**



**హిందూపురం మేజర్ న్యూస్ :** రూరల్ మండల పరిధిలోని పెద్ద గుడ్డం పల్లి గ్రామంలో ఉషోదయ అప్పర్ ప్రైమరీ పాఠశాల ను శనివారం డిప్యూటీ డిఇఓ రెడ్డప్ప సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని తెలియజేశారు. దేవుని పూజకు పుష్పాలు ఎంత ప్రాముఖ్యమో వికసించే పుష్పాలు లాంటి విద్యార్థులను ఉన్న దశ నుండి ఉన్నత స్థాయికి తీసుకురావడం లో ఉపాధ్యాయుని పాత్ర అద్వితీయమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఉషోదయ పాఠశాల ఎజిఎం రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శివరాం ,ఏవో అరుణకుమారి , ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి ,ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ ని సన్మానించడం జరిగింది.

### పరిశుభ్రతలో చివరి స్థానం రావడంపై కౌన్సిల్ అసంతృప్తి..

# ముందుకు వెళ్లడానికి కృషి చేస్తాం..

### కమిషనర్ క్రాంతి కుమార్...



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పరిశుభ్రత అంశంలో రాష్ట్రంలో పుట్టపర్తి మున్సిపాలిటీ చివరి నుంచి మూడో స్థానానికి రావడం పై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ సూర్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో దక్షిణాసియాలో పుట్టపర్తి మున్సిపాలిటీకి పరిశుభ్రత అంశంలో రెండవ ర్యాంకు వచ్చిందని, నేడు ఇదే మున్సిపాలిటీ రాష్ట్రంలోని చివరి నుంచి మూడవ స్థానానికి పడిపోవడం విచారించదగ్గ విషయమన్నారు. పరిశుభ్రత అంశంలో ముందున్న పుట్టపర్తి మున్సిపాలిటీ నేడు మడకశిర, పెనుకొండ నగర పంచాయతీల కంటే వెనుకబడడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మున్సిపాలిటీలోని అధికారులు, సిబ్బంది ఏవిధంగా పని చేస్తున్నారో దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తి పురపాలక సంఘం రాష్ట్రంలో 123 వ ర్యాంకు వెళ్లడం కౌన్సిల్ కు అవమానంగా ఉందన్నారు. పరిశుభ్రతలో ఇంత వెనుకబడడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. స్వచ్ఛంద బహుమతులు ఇవ్వడానికి ఏర్పాటు చేసే కార్యక్రమానికి పుట్టపర్తి మున్సిపాలిటీ నుంచి ఐదు లక్షలు కేటాయించడానికి తీర్మానం ప్రవేశపెట్టడం సరైంది కాదని, శత జయంతి వేడుకల సమయంలో ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. ఈ విషయంపై కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక నిధులు వచ్చాయని, ఆ నిధులు ఖర్చు చేయడానికి అకౌంట్ కొరకు కౌన్సిల్ నందు పెట్టడం జరిగిందన్నారు. పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్డేట్ చేయకపోవడం వల్ల స్వచ్ఛ ఆంధ్రాలో తక్కువ ర్యాంకు వచ్చిందని, వచ్చే ఏడాదికి 50 నుంచి 70 అంకెల లోపు వెళ్లడానికి కృషి చేస్తామన్నారు. శానిటేషన్, లైటింగ్, డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్ ఫ్రీ ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. పుట్టపర్తి నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘం గా మారినందున 20 నుంచి 27 వార్డులు పెంచడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, 27 వార్డుల పునర్విభజన కొరకు సలహాలు సూచనలతో పాటు అభ్యంతరాలు ఉంటే తెలపాలని కమిషనర్ తెలపన్నారు. మున్సిపాలిటీలోని కౌన్సిలర్ లకు అధికారులు కనీస గౌరవం ఇచ్చే విధంగా ప్రవర్తించాలని వైస్ చైర్మన్ తిప్పన్న ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

### వైసిపి ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దీపికమ్మ సూచనల మేరకు ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులును వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, నాయకులు శ్రీరాములు, మలుగూరు శివన్న, జంగం చందు, నవీన్, నరసింహులు, మేళాపురం రవి, ఎరుకల శంకర, నారాయణప్ప, మద్దిలేటి, సిద్ధప్ప, సీనప్ప, కిరణ్, పూలకుంట బాబావలి, తదితరులు పాల్గొన్నారు.







# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీ.
- సొంత నిధులతో ఆటో కార్మికులకు ఒక సంవత్సర బీమా పాలసీ.
- ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇళ్లను నిర్మిస్తాం.
- ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీల లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు నెరవేరుస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పట్టణంలో పురవీధుల గుండా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు శనివారం 15 వేల రూపాయల చొప్పున ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అందచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి గా చంద్రబాబు నిలిచారన్నారు. ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు.

గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు 200కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో డ్రైవర్లకు 445 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. ప్యాసింజర్లను గమ్యస్థానాలకు చేర్చే విషయంలో ఆటో డ్రైవర్లు చాలా జాగ్రత్తగా చేరుస్తారని చాలా నిబద్ధతగా నిజాయితీగా ఉంటారని ఏ ఉన్నత పదవులు ఉన్నవారు కూడా ఆటలో ప్రయాణం చేసి ఉంటారన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు సరిగా ఉండేవి కావన్నారు. ఆటో డ్రైవర్ల కు టాక్స్ లు పెంచుతూ గత ప్రభుత్వం వేధింపులకు గురి చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్ల ఖాతాలో వేసి అనేక రూపాలలో టాక్స్ లు వసూలు చేసేధన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రోడ్డులను మరమ్మత్తు చేయడం జరిగిందన్నారు, టాక్సులు పెంచకుండా డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలవడం జరిగింధన్నారు. నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు అందుబాటులో త్వరలో పట్టణంలో ఆర్డిఓ అధికారుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే మడకశిర ప్రాంతానికి డిఫెన్స్, టెలికాం ఫ్యాక్టరీ, సోలార్ ప్రాజెక్ట్ రాబోతున్నాయన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా మడకశిర ప్రాంతంలోని చెరువులకు కృష్ణా జలాలతో నింపుతామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అమరాపురం చెరువు వరకు కృష్ణా జలాలను తరలించి అన్ని చెరువులను నీటితో నింపుతామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, మండల కన్వీనర్ నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు, కౌన్సిలర్ లు, క్లస్టర్ ఇంచార్జిలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ఆటో క్యాబ్ డ్రైవర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర నాయుడుకు ఘన సన్మానం చేసిన వైసిపి నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడుని నియమించినందుకు శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి ఆయన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వైసిపిలోనే ప్రతి ఇంటికి పథకాలు అందేవి

### వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రతి ఇంటికి వెళ్లి వాలంటీర్లు పథకాలు అందరికీ అందేలా చూసేవారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని గోపాలపురంలో బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పథకాల సక్రమంగా అందడం లేదని పథకాల గురించి చెప్పే నాధుడే కరువయ్యారని ప్రజలు వాపోయారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పార్టీలు బ్రహ్మానంద రెడ్డి, మారంపల్లి మారెన్న, మాజీ రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, సురేష్, హల్లి నాగరాజు, ఆది, సద్గురు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెరర్‌ను కలిసిన రాంప్రసాద్ నాయక్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా పేదల పెన్నిధి, ఆశాజ్యోతి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్ ను మర్యాద పూర్వకంగా కలిసి డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ కలిశారు. ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ మళ్లీ పునరుద్ధరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని.. జిల్లాలో మళ్లీ నిరంతరాయంగా ఆర్డిటి సేవలు కొనసాగేలా తమవంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్లకి కూడా కూటమి ప్రభుత్వంలో రూ.15వేలు ఆసరా

### రూరల్ బ్యాంక్ అధ్యక్షులు వాల్మీకి నాగార్జున



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం తో హనకనహళ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లకు రూ.15వేలు అందినట్లు రూరల్ బ్యాంకు అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు వాల్మీకి నాగార్జున తెలిపారు. ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కనేకల్ మండలం హనకనహళ్ గ్రామంలో ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేలు సహాయం అందింది. ఈ కార్యక్రమంలో కనేకల్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగార్జున, జనసేన కన్వీనర్ రవికుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్ వాల్మీకి గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి, సీనియర్ నాయకులు సుంకన్న, సిద్ధారెడ్డి పథకంలో లబ్ధి పొందిన వారు. ఈ కార్యక్రమంలో చంద్ర, బసవరాజు, నాగభూషణ, నాగేంద్ర, అనిల్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర నాయకులు పాల్గొన్నారు.




## నేటి నుండి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నేటి నుంచి (అక్టోబర్ 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు) నాలుగు రోజులపాటు అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని జేశ్యాప్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్‌లు వెల్లడించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటి సభ్యులు అనంతపురం క్రీడా మైదానంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడిరచారు. ఈ క్రికెట్ టోర్నీకి రాష్ట్రంలోని 13 జిల్లాల జర్నలిస్టులు అందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నిత్యం ఎంతో పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు అలా సరదాగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ ఒకే వేదికపైకి రావటం అందుకు అనంతపురం వేదిక కావడం సంతోషకరమన్నారు. మునుపెన్నడు లేని విధంగా మొట్టమొదటి సారిగా అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు లీగ్ పద్ధతిలో జరుగుతాయన్నారు. అనంతరం అనంతపురం క్రీడ మైదానాన్ని జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పరిశీలించారు. కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణ శ్రీ, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, గుమ్మనూరు జయరాం, జేసీ అస్మిత్‌రెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూరరెడ్డి హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోనంకి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు యనుముల కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల క్రితం హత్య కేసును ఛేదించిన నల్లచెరువు పోలీసులు

### నిందితుల అరెస్టు... డి.ఎస్.పి





**కదిరి, మేజర్ న్యూస్ :** జిల్లాలో అనుమానాస్పదంగా మృతి చెంది మిస్టరీగా మారిన పాత హత్య కేసులపై శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. పాత కేసులను ముమ్మరంగా దర్యాప్తు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచి శిక్ష పడేవిధంగా చేయాలని పోలీ సులకు సూచించారు. అందులో భాగంగానే కదిరి పోలీస్ సభ్యత్వం పరిధిలోని నల్లచెరువు మండలంలో 2023 లో లో అమర్నాథ్ అనే వ్యక్తి అదృశ్యమ యాలన్న ఫిర్యాదు పై నల్లచెరువు పోలిస్టే షన్లో కేసు నమోదు అయినట్లు కదిరి డిఎస్పి శివన్నారా యణ స్వామి తెలిపారు. ఈ మిస్టరీ కేసును సిఐ, ఎస్సై లు దృష్టి సారించి హత్య కేసును చేదించడం తోపాటు ఇందులో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డి.ఎస్.పి శివ నారాయణస్వామి వెల్లడించారు. నల్లచెరువు మండలం అల్లు గుండు గ్రామానికి చెందిన షేక్ దాదా పీర్ అనే ఇతనికి గ్రామానికి చెందిన తంగేడికుంట అమర్నాథ్ అతనితో పరిచయం ఉండగా , తరచూ దాదా పేరు ఇంటికి వస్తుండే వాడిని తెలిపారు. ఆయన భార్య స్నానం చేస్తున్న సమయంలో వీడియో రికార్డింగ్ చేసి తన కోరిక తీర్చాలని అతని భార్యను ఒత్తిడి తెచ్చారన్నారు. ఇదే విషయమై నల్లచెరువు మండలం లోని కుమ్మరవాండ్లపల్లి చెందిన పటాన్ సాదిక్ భాషాలకు చెప్పి ఎలాగైనా అమర్నాథ్ చంపాలని నిర్ణయించు కొన్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే 2023 జూన్ 10వ తేదీన రాత్రి తంగేడుకుంట అమర్నాథ్ను కదిరి రూరల్ మండలం బాలప్ప గారి పల్లి సమీపంలో గల గుట్ట వద్దకు ఆటోలో తీసుకెళ్లి అక్కడ రాళ్లతో కొట్టి హత్య చేసి, మృతదేహానికి రాళ్లు కట్టి చెర్లోపల్లి డ్యాం లో పడేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయిలు షేక్ దాదా పీర్, పటాన్ మహమ్మద్ యాసీన్, పటాన్ సాదిక్ భాషలు శుక్రవారం నల్లచెరువు పోలీస్ స్టేషన్లో లొంగిపోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇందితులపై కేసు నమోదు చేసి డిమాండ్ తరలించి నట్లు డిఎస్పి తెలిపారు. మీడియా సమావేశంలో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాల్మీకి జయంతి వేడుకల బహిష్కరణ

### వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వాల్మీకి బోయల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభు త్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బహిష్కరిస్తున్నట్లు మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. తరతరాలుగా రాష్ట్రంలో వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో కొనసాగుతుండగా, 1950 దశకంలో అప్పటి ప్రభుత్వం శాస్త్రీయ విధానంతో ఏ జాతి ఎదుర్కొని రీతిలో వాల్మీకులను మైదాన ప్రాంతంలో బీసీలుగా, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలుగా వర్గీకరించి వాల్మీకి జాతికి తీరని ద్రోహం చేయడం జరిగింద న్నారు. దశాబ్దాలుగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చా లంటూ ఆందోళనలు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ఎటు వంటి చర్యలు చేపట్ట లేదన్నారు. మైదాన, ఏజెన్సీ ప్రాంతాలలో వాల్మీకులను రెండు రకాలుగా వర్గీకరిం చడంతో రాజ్యాంగ బద్ధంగా పొందాల్సిన హక్కులను కోల్పో వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ వాల్మీకి బోయలు రాజ్యాంగబద్ధంగా లభిస్తున్న హక్కులను కోల్పోవడం వలన నేటికీ దుర్భర జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో గతంలో కూటమి నాయకులు వాల్మీకుల కు ఎస్టీ హెూదా కల్పిస్తామని, వారి సంక్షేమం అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో వర్గీకరించడం రాష్ట్ర పరిధిలో ఉందంటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర పరిధిలో ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను మోసం చేస్తున్నారన్నారు, అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించిన నేటికీ కార్యరూపం దాల్చ లేదన్నారు, వాల్మీకి బోయలు దశాబ్దా లుగా పోరాటాలు సలుపుతున్న సమస్యల పరిష్కారం పట్ల రాజకీయపక్షాలు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒక రీతిగా, అధికారం పొందాక ఒకరీతిగా ప్రవర్తించడం దారుణం అన్నారు, పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా నేటికీ వాల్మీకి బోయలు అన్ని రంగాలలో వెనుకబడి వారి పల్లకి మోసి బోయలు గాని కొనసాగుతున్నారన్నారు. వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నిధులు మంజూరు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామన్నారు. ప్రభు త్వాలు చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను బహిష్కరిస్తూ, పట్టణాలు, గ్రామాలలో స్వయంగా వాల్మీకులే మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించుకుంటామన్నారు.